# హరీశ్.. వర్క్ ఫ్రం హోం

**హైదరాబాద్, నవంబరు 5:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించుకోవడం బీఆర్ఎసకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. దీంతో విజయ సాధనకు పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో.. ఏ ఎన్నికల్లోనైనా పార్టీలో కీలక పాత్ర పోషించే దీటైన వ్యూహకర్త.. తాను స్వయంగా విజేతగా నిలవడంతో పాటు తమ అభ్యర్థులను సైతం గెలిపించుకోవడంలోనూ చాతుర్యం చూపే మాజీ మంత్రి హరీశ్‌రావు ఈసారి ప్రచారం రంగంలో లేకపోవడం పార్టీకి లోటుగా మారింది. కొన్ని రోజుల క్రితం ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో నేరుగా ప్రచారంలో పాల్గొనలేక పోయినా.. కొద్ది రోజులు గడవడంతో.. ఒకవైపు తనను పరామర్శించేందుకు వచ్చేవారితో మాట్లాడుతూ.. మరోవైపు తన ఇంట్లోనే ముఖ్యనేతలతో సమావేశమవుతున్నారు. పార్టీ నిర్వహించిన, ఇతరులు చేసిన సర్వేల సమాచారాన్ని క్రోడీకరిస్తున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా పార్టీ ఎక్కడ, ఎందుకు వెనుకబడి ఉందో అంచనా వేస్తున్నారు.


TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## అబద్ధాలు చెప్పడంలో బీఆర్ఎస్, బీజేపీ పోటీ!

### జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య

**హైదరాబాద్, నవంబరు 6:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు త?థ్యమని తెలిసి బీఆర్ఎస్, బీజేపీ అబద్ధాలతో పోటీపడుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. మంత్రి సమక్షంలో రెహ్మత్‌నగర్ డివిజన్‌లోని వివిధ పార్టీలకు చెందిన వందలాది మంది కార్యకర్తలు కాంగ్రెసలో చేరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు, బీఆర్ఎస్ అబద్ధాలకు మధ్య జరుగుతున్న యుద్ధమని పొంగులేటి చెప్పారు. గత పదేళ్లలో ఈ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసిన బీఆర్ఎస్ ఇప్పుడు వేలాది కోట్లు ఖర్చు చేశామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. రెండేళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నియోజకవర్గంలో రూ.400 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని, 14వేల కొత్త రేషన్ కార్డులు వచ్చాయని చెప్పారు. సన్నబియ్యంలో సగం ఖర్చు కేంద్రానిదే అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెబుతున్నారని, అలాంటప్పుడు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదని పొంగులేటి ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ చెప్పే అవాస్తవాలను ప్రజలు నమ్మరని, ఈనెల 11న జరిగే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారన్నారు.


సంపుటి : 1 | సంచిక : 71 | శుక్రవారం 7-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.


# వన్ విజన్.. వన్ డైరెక్షన్

**ఇదే ప్రభుత్వ విధానం: చంద్రబాబు**

**ప్రతి నియోజకవర్గానికీ విజన్ ప్లాన్**

**సచివాలయాలు విజన్ యూనిట్లుగా పనిచేయాలి**

**అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి**

**'డేటా ఆధారిత పాలన'పై సదస్సులో సీఎం చంద్రబాబు నిర్దేశం**



**అమరావతి, నవంబరు 6:** 'వన్ విజన్- వన్ డైరెక్షన్' అనేదే రాష్ట్ర ప్రభుత్వ విధానమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక నుంచి గ్రామ/వార్డు సచివాలయాలు విజన్ యూనిట్లుగా పని చేయాలని నిర్దేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో 'డేటా ఆధారిత పాలన'పై సదస్సు జరిగింది. దీనికి మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులు హాజరవగా.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. డేటా ఆధారంగా పాలన ఏ విధంగా చేపట్టాలి.. సత్వర నిర్ణయాలు ఏ విధంగా తీసుకోవాలి.. డేటా ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు ఎలా మెరుగైన సేవలు అందించవచ్చనే అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఏ హోదాలో ఉన్నా పౌరులకు సంతృప్తి కల్పించేలా అందరం పని చేయాలన్నారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని, పౌరులకు సుపరిపాలన అందించాలని.. ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. ఇందుకు అనుగుణంగా విజన్ ప్రణాళికలు రూపొందించామన్నారు. నెల, త్రైమాసికాల వారీ లక్ష్యాలు పెట్టుకుని ఫలితాలు సాధించాలని సూచించారు. ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ డేటా ఆధారిత పాలనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సీఎం ఇంకా ఏం చెప్పారంటే.. 2047 స్వర్ణాంధ్ర విజన్ లక్ష్య సాధన కోసం గ్రామ/వార్డు సచివాలయాలు విజన్ యూనిట్లుగా పని చేయాలి. ఈ విభాగాన్ని సమర్థంగా వినియోగించుకోవాలి.

మిగతా 7లో...

## జూబ్లీహిల్స్ ఫలితం.. ప్రభుత్వంపై

# రెఫరెండమే

### కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపైప్రజల కోపం బయటపడుతోంది

- **కాంగ్రెస్ ఓడిపోతుందని రేవంత్ భయం**
- **అందుకే ముఖ్యమంత్రి అయి ఉండీ గల్లీల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు**
- **అసలు ఇప్పుడున్నది కల్తీ కాంగ్రెస్ బీజేపీతో కలిసి పనిచేస్తోంది**
- **బానిసకే బానిస అన్నట్టు రేవంత్ పరిస్థితి**
- **కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కలిసి బీజేపీ అభ్యర్థిని బకరా చేస్తారు**
- **కవిత అప్పుడు మా పార్టీలో ఉండేది.. ఇప్పుడు కాదు**
- **బీఆర్ఎస్ మరింత ఎక్కువ మెజారిటీతో గెలుస్తుంది**


7

**హైదరాబాద్, నవంబరు 6:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు రెఫరెండమేనని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఎన్నిక తెలంగాణ ప్రజానీకానికి ఒక కనువిప్పు అవుతుందని చెప్పారు. తమ పార్టీ గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నిక నేపథ్యంలో కేటీఆర్ 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో అధికార మార్పిడి జరగకపోవచ్చు. కానీ మేం కొట్లాడేది ఈ ఒక్కసీటు గెలవడంకోసం కాదు.. ఈ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు ఎంత కోపంగా ఉన్నారన్నది బయటపడుతుంది. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉంటే తెలంగాణలో కాంగ్రెస్ మరో 15ఏళ్లు గెలిచే పరిస్థితి ఉండదు. మీడియా మేనేజ్‌మెంట్‌తో ఎన్నిరోజులు మభ్యపెడతారు. ప్రజలు తిప్పికొట్టబోతున్నారని, అధిష్ఠానానికి విషయం తెలిసిపోతుందని రేవంత్‌రెడ్డి భయపడుతున్నారు. అందుకే ఏ సీఎం కూడా తిరగనంతగా గల్లీల్లో తిరిగి ప్రచారం చేస్తున్నారు. గతంలో ఏ సీఎం అయినా కుల సంఘాలతో మీటింగ్ పెట్టిన ఉదంతాలు ఉన్నాయా? ఈ సీఎం పెడుతున్నారు. సినీ కార్మికులను ప్రసన్నం చేసుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు" అని కేటీఆర్ విమర్శించారు. గత ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ 16 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారని, ఇప్పుడు అంతకన్నా ఎక్కువ మెజారిటీతో బీఆర్ఎస్ గెలుస్తుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కసీటూ గెలవని అంశాన్ని ప్రస్తావించగా.. పార్లమెంటు ఎన్నికల్లో మొత్తం దేశం మోదీకి వ్యతిరేకమా, అనుకూలమా అన్నట్టు చీలిపోయిందని, ఎన్డీయేలోగానీ, ఇండి కూటమిలోగాని లేని పార్టీలకు సీట్లు రాలేదని కేటీఆర్ చెప్పారు.

**కాంగ్రెస్, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయి..**

రాష్ట్రంలో బీజేపీ రెండేళ్లుగా కాంగ్రెసతో కలిసి పనిచేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. "బీజేపీ ఒక్క సమస్యపై అయినా పోరాటం చేసిందా? బీజేపీ జైల్లో పెట్టినది మా నాయకులను. మా నాయకురాలు కవిత మీదే ఈడీ దాడులు జరిగాయి. అప్పుడు ఆమె మా నాయకురాలు. ఇప్పుడు కాదు. మరి పొంగులేటి మీద ఈడీ దాడులు జరిగితే కిషన్‌రెడ్డి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. సీబీఐని రాహుల్‌గాంధీ రోజూ తిడతారు. కానీ రేవంత్‌రెడ్డి సీబీఐకి కేసులను అప్పగిస్తారు. రేవంత్‌రెడ్డి ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ అంటారు. కాంగ్రెసకు తెలంగాణ ఏటీఎంగా మారిందని అమిత్‌షా అంటారు. కానీ కేసులు ఉండవు. రేవంత్‌రెడ్డి బావ మరిదికి కేంద్ర అమృత్ పథకంలో రూ.1.150 కోట్ల కాంట్రాక్టు వస్తుంది. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే బీజేపీ ఎంపీలకు రెడ్ కార్పెట్లు పరిచి స్వాగతాలు పలుకుతున్నారు. అదానీకి స్వాగతం పలుకుతున్నారు. చోటా భాయ్, బడా భాయ్ సంబంధం ప్రజలకు అర్థమైంది" అని పేర్కొన్నారు. అసలు ఇప్పుడున్నది కల్తీ కాంగ్రెస్ అని, ఇదొక కాషాయ, పంచకూట కూటమి అని విమర్శించారు. బీజేపీ కూడా కాంగ్రెసకు సహాయపడేందుకే జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తోందని.. నిన్న మొన్నటి వరకు పత్తా లేని బండి సంజయ్ ఈ రోజు హిందూ, ముస్లిం అంటూ గావుకేకలు పెడుతున్నారని వ్యాఖ్యానించారు.

## యువతరానికి మీరు ఆదర్శం



న్యూఢిల్లీ: మహిళల వన్డే వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును గురువారం రాష్ట్రపతి భవన్‌లో కలిసింది. మెగా టోర్నమెంట్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శన కనబరచిందని ఈ సందర్భంగా రాష్ట్రపతి కొనియాడారు. ట్రోఫీతో హర్మన్ సేన చరిత్ర సృష్టించడంతో పాటు యువతరానికి ఆదర్శంగా నిలిచిందని ముర్ము ప్రశంసించారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ ట్రోఫీని కెప్టెన్ హర్మన్ రాష్ట్రపతికి అందజేయడంతోపాటు జట్టు సభ్యులు సంతకాలు చేసిన జెర్సీని కూడా బహూకరించారు.

# తొలిదశలో పోటెత్తిన బీహార్ ఓటర్లు

### రికార్డు స్థాయిలో 64.66 శాతం పోలింగ్..!




బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్‌కు ఓటర్లు పోటెత్తారు. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాంతో, తొలి విడతలో రికార్డు స్థాయిలో 64.66 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఫస్ట్ ఫేజ్‌లో భాగంగా రాష్ట్రంలోని 243 స్థానాలకుగానూ 121 స్థానాలకు గురువారం ఎన్నికలు జరిగాయి. జనం భారీగా తరలివచ్చి ఓటేయడంతో ఏ పార్టీకి లాభించనుందో తెలియాల్సి ఉంది. అయితే.. అన్ని పార్టీల నేతలు ఓటర్లు తమకే మద్దతు పలికారనే నమ్మకంతో ఉన్నారు. డిప్యూటీ కలెక్టర్‌పై దాడి మినహా తొలి విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఈసీ చెప్పారు. అయితే.. తమ పార్టీ మద్దతుదారులున్న స్ట్రాంగ్ బూత్‌ల వద్ద తరచూ విద్యుత్ కోత ఏర్పడిందని మహాగఠ్ బంధన్ నేతలు ఫిర్యాదు చేశారు. తొలి విడత ఎన్నికల్లో పోలింగ్ జరిగిన నియోజకవర్గాల్లో మహాఘట్ బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ (రఘోపూర్), లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు, జనశక్తి జనతాదళ్ నేత తేజ్ ప్రతాప్ యాదవ్ (మహువా), ఉప ముఖ్యమంత్రి, బీజేపీ నేత సామ్రాట్ చౌదరి (తారాపూర్) ఉన్నారు. రెండో విడత ఎన్నికలు నవంబర్ 11న జరుగనున్నాయి.

**14న ఫలితాలు**

రాష్ట్రంలోని 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడుతల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. తొలి విడతలో భాగంగా 18 జిల్లాల్లోని 121 అసెంబ్లీ స్థానాల్లో ఇవాళ (గురువారం) పోలింగ్ జరిగింది. ఈ నెల 11న మిగతా 122 అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ జరుగనుంది. అనంతరం.. ఈ నెల 14న ఫలితాలను వెల్లడించనున్నారు. తొలి విడతలో ఎన్డీయే కూటమి నుంచి జేడీయూ 57 స్థానాల్లో పోటీ చేయగా, బీజేపీ 48 చోట్ల, ఎల్‌జేపీ 14, ఆర్ఎల్ఎం 2 స్థానాల్లో బరిలో నిలిచింది. మహాగఠ్ బంధన్ కూటమి నుంచి ఆర్జేడీ 73 చోట్ల, కాంగ్రెస్ నుంచి 24 మంది, సీపీఐ-ఎంఎల్ తరఫున 14 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ సారథ్యంలోని జన్ సురాజ్ పార్టీ 119 మంది పోటీలో ఉన్నారు.

## కాల్పుల విరమణ ఊహించని పరిణామం

**తెలంగాణ మావోయిస్టు పార్టీ నిర్ణయంపై స్పందించిన తూర్పు ప్రాంతీయ బ్యూరో**



తెలంగాణ మావోయిస్టు పార్టీ చేసిన కాల్పులు విరమణ ప్రకటన ఊహించని పరిణామని మావోయిస్టు పార్టీ తూర్పు ప్రాంతీయ బ్యూరో (ఈఆర్‌బీ) ప్రతినిధి 'సిగ్నల్' పేరుతో గురువారం ఓ లేఖ విడుదలైంది. తెలంగాణ మావోయిస్టు పార్టీ తెలంగాణ ప్రభుత్వంతో ఏకపక్షంగా కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకుందని ఆ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ మావోయిస్టు పార్టీ ఎలాంటి నోటీసులు లేకుండా, అధికారికంగా ప్రకటించకుండా, తెలంగాణ ప్రభుత్వానికి లొంగిపోయిందని, కనీసం అక్కడి పరిణామాల గురించి తమకు చెప్పకపోవడం బాధాకరమని తెలిపారు. సీఆర్‌బీ ప్రాంతంలో (ఛత్తీసగఢ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్) జరగుతున్న సాయుధ, నిరాయుధ లొంగుబాట్లు, ఒప్పందాలను ఈఆర్‌బీ ఖండిస్తోందన్నారు. అవి పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించాయని, విప్లవ ఉద్యమంలో ఒడుదుడుకులు సహజమని, వాటిని దాటుకుంటూ తమ పార్టీ ఈ దశకు చేరుకుందని సిగ్నల్ ఆ లేఖలో పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..?

**ఈసీకి మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూటి ప్రశ్న**



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాలు కోడ్‌ను ఉల్లంఘించేలా ఉన్నా ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఈసీని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకపోతే పథకాలు బంద్ అవుతాయని సీఎం అనడం కోడ్ ఉల్లంఘన కాదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి ఇంకా మూడు రోజుల గడువే ఉంది. ఎన్నికల కమిషన్ దృష్టికి బీఆర్ఎస్ చాలా అంశాలు తీసుకెళ్లింది.

# సిద్ధరామయ్య సర్కారుకు ఎదురుదెబ్బ..

## అప్పీల్‌ను తోసిపుచ్చిన హైకోర్టు..!




కర్నాటక హైకోర్టులో సిద్ధరామయ్య సర్కారుకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ సంస్థల కార్యాకలాపాలను పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై గతంలో హైకోర్టు ధార్వాడ్ సింగిల్ జడ్జి బెంచ్ స్టే ఇచ్చింది. సింగిల్ జడ్జి నిర్ణయాన్ని ప్రభుత్వం సవాల్ చేసింది. స్టే విషయంలో అదే బెంచ్‌కు వెళ్లాలని న్యాయమూర్తులు ఎస్‌జీ పండిట్, గీతా కేబీలతో కూడిన డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి సూచించింది. అయితే, సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ప్రాంగణాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని.. నిర్వహించే ముందు ప్రైవేటు సంస్థలు పరిపాలనా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా కార్యక్రమం, ఊరేగింపు భారత జాతీయ చట్టం నిబంధనల ప్రకారం చట్టవిరుద్ధమని పేర్కొంది. ఈ ఉత్తర్వులు ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా చేసుకున్నట్లుగా ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆర్ఎస్ఎస్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ.. ఉత్తర్వుల్లోని నిబంధనలు ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు, మార్చ్‌లపై ప్రభావం చూపే ఉద్దేశంతో ఉన్నాయని విమర్శలు వచ్చాయి. ఈ ఉత్తర్వులను పునస్చైతన్య సేవా సమస్త అనే సంస్థ ధార్వాడ్ హైకోర్టు బెంచ్‌లో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ బెంచ్ జడ్జి ప్రభుత్వ ఉత్తర్వులపై మధ్యంతర స్టే ఇచ్చింది. అయితే, ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణ సందర్భంగా.. ప్రజలంతా కలిసి కవాతు చేయాలనుకుంటే.. దాన్ని ఆపొచ్చా? అంటూ బెంచ్ ప్రశ్నించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై దిసభ్య ధర్మాసనం అప్పీల్ దాఖలు చేసేందుకు సింగిల్ జడ్జి న్యాయమూర్తిని ఆశ్రయించాలని సూచించింది.ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ శెట్టి వాదనలు వినిపిస్తూ.. ఈ ఉత్తర్వు ర్యాలీలు, ఊరేగింపులు వంటి వ్యవస్థీకృత కార్యక్రమాలకు వర్తిస్తుందని, అనధికారిక సమావేశాలకు కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిరసనలను ఫ్రీడమ్ పార్క్‌కు, క్రీడా కార్యక్రమాలను కంఠీరవ స్టేడియానికి పరిమితం చేసిందని పేర్కొన్నారు. పునశ్చేతన సేవా సంస్థ, వీ కేర్ ఫౌండేషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అశోక్ హర్నహళ్లి వాదనలు వినిపిస్తూ.. క్రికెట్ ఆడే జట్టు సైతం ప్రతిరోజూ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

## 4కోట్ల స్థలం వ్యవసాయ శాఖకు అప్పగింత

**రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి ఉదారత**

**యాచారం, నవంబరు 6:** రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. రంగారెడ్డి జిల్లా యాచారంలో ఉన్న రూ.4 కోట్ల విలువైన సొంత స్థలం, అందులో నిర్మించిన భవనాన్ని జిల్లా వ్యవసాయశాఖకు గురువారం రిజిస్ట్రేషన్ చేశారు. మండల కేంద్రంలో పదేళ్ల క్రితం ఎం.కోదండరెడ్డి 400గజాల స్థలాన్ని కొనుగోలు చేసి అందులో ఓ భవనాన్ని నిర్మించుకున్నారు.

# జూబ్లీహిల్స్ ఫలితం..

(మొదటిపేజీ తరువాయి)

కిషన్‌రెడ్డి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కాదని, రేవంత్‌రెడ్డికి సహాయ మంత్రి అని విమర్శించారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఇద్దరూ కాంగ్రెస్ అభ్యర్థికి సహాయం చేసి, బీజేపీ అభ్యర్థిని బకరా చేసి పోతారని ఎద్దేవా చేశారు. అయితే రాహుల్ గాంధీకి బానిస అయిన కేసీ వేణుగోపాల్‌కు బానిసలా రేవంత్ పరిస్థితి ఉందని..అందుకే బీజేపీతో చీకటి ఒప్పందాలే తప్ప... కేంద్రంతో గట్టిగా మాట్లాడి నిధులు తెచ్చుకోలేని పరిస్థితి నెలకొందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ సానుభూతిపరులు మాగంటి సునీతకే మద్దతుగా నిలుస్తారని, బీఆర్ఎసకు ఓటేస్తారని భావిస్తున్నట్లు కేటీఆర్ చెప్పారు. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాలు పెడతామంటూ కాంగ్రెస్ చెప్పడం దారుణమని పేర్కొన్నారు. కాంగ్రెసకు వ్యతిరేకంగానే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని గుర్తు చేశారు. తమ కుటుంబం కూడా కాంగ్రెసకు వ్యతిరేకమేనని చెప్పారు. పీజేఆర్ మీద ఇప్పుడు ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ఆయన కుమారుడికి జూబ్లీహిల్స్‌లోగానీ, ఖైరతాబాద్‌లోగానీ టికెట్ ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ ఒంటరిగా పోరాడుతోందని, మిగతా పార్టీలన్నీ గుంపుగా తమ మీద పోటీపడుతున్నాయని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెసకు మజ్లిస్ మద్దతు ఉన్నా.. ముస్లింల ఓట్లలో అత్యధికం బీఆర్ఎసకే పడతాయని ధీమా వ్యక్తం చేశారు. ఇక ఫార్ములా-ఈ కేసులో అవినీతి ఏమీలేకపోయినా ఏదో చేయాలని చూశారని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని చూపేందుకు రేవంత్‌రెడ్డి ఎన్నో విఫల ప్రయత్నాలు చేశారని విమర్శించారు. తాము అయితే విధానపరమైన అంశాలపైనే విమర్శలు, ప్రతి విమర్శలు చేస్తామన్నారు.

## మాగంటి చావుకు కారణం కేటీఆరే

**రేవంత్‌కు దమ్ముంటే విచారణ జరిపించాలి**

**సీఎం పదవి కోసం కేటీఆర్ ఏమైనా చేస్తారు**

**కవితక్కా.. మీ తండ్రి బాగుగోలు చూసుకో..**

**టోపీ పెట్టుకున్న రేవంత్‌ను చూస్తే నటుడు వేణుమాధవ్ గుర్తుకొస్తారు: కేంద్ర మంత్రి సంజయ్**

**బోరబండలో రోడ్ షోకు అనుమతి లేదని తొలుత ప్రచారం.. బీజేపీ వర్గాల సీరియస్**

**అనుమతి ఉన్నా, లేకున్నా వస్తానన్న బండి**

**ఆ తర్వాతే ర్యాలీకి ఓకే చెప్పిన పోలీసులు**



**హైదరాబాద్ సిటీ/బోరబండ, నవంబరు 6:** మాగంటి గోపీనాథ్ చావుకు కేటీఆరే కారణమని, ఇది గోపీనాథ్ తల్లి చెప్పిన మాట అని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే.. గోపీనాథ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌కు రోషం ఉంటే థర్డ్ డిగ్రీ ప్రయోగించాలని, అప్పుడు అసలు విషయం బయటపడుతుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా ఆయన గురువారం రాత్రి బోరబండలో రోడ్డు షో నిర్వహించారు. "కేసీఆర్ మూరు?డైతే ఆయన కుమారుడు ఇంకా మూరు?డు" అంటూ బండి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవ్వాలని కేటీఆర్‌కు లేదని ఆరోపించారు. ఎప్పుడెప్పుడు గద్దెనెక్కుతానా? అని కేటీఆర్ చూస్తున్నారని, ఆయనకు వావివారుసలు లేవని..ముసలిముతకా అన్న తేడాలు లేవని, సీఎం పదవి చేపట్టేందుకు ఆయన ఏమైనా చేస్తారని ఆరోపించారు. అన్నదమ్ముల గురించి పట్టించుకోవొద్దని కవితకు సూచించారు. "తల్లిదండ్రులను కుమారులు పట్టించుకోరు. కూతుళ్లే చూస్తారని, కవితక్కా.. అప్పుడప్పుడు తండ్రి దగ్గరికి పోయి బాగోగులు చూసుకుంటూ ఉండు" అని సూచించారు. కేసీఆర్‌పై కొట్లాడింది.. ఆయన్ను ఫామ్‌హౌసకు పరిమితం చేసింది తామేనన్నారు. "రాష్ట్రంలో ఏనుగులు తినేటోడు పోయి పీనుగలు పీక్క తినేటోడు వచ్చిండు" అంటూ రేవంత్‌రెడ్డిపై పరోక్ష విమర్శలు చేశారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగితే రూ.9 వేల కోట్ల మేర అవినీతిపైనే సీబీఐ విచారణ ఎందుకు కోరినట్లు? రూ.లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా? అని రేవంత్‌కు సవాల్ చేశారు. రావు వచ్చినా, రెడ్డి వచ్చినా మేం చెప్పినట్లు వినాల్సిందేనని ఒవైసీ చెప్పినా.. పౌరుషం లేని దద్దమ్మలు కాంగ్రెసోళ్లు అని విమర్శించారు. తెలంగాణను ఇస్లాం రాజ్యంగా మార్చాలని ప్రయత్నిస్తున్నారని, దీనిపై హిందువులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్‌లో గెలిస్తే, తెలంగాణలో చాలాచోట్ల కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. టోపీ పెట్టుకున్న రేవంత్‌ను చూస్తే తనకు సినీనటుడు వేణుమాధవ్ గుర్తుకొచ్చారని, అజారుద్దీన్ చేత 'వక్రతుండ మహాకాయ..' అని గణపతి శ్లోకం చదవించే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఒవైసీ సోదరులను భాగ్యలక్ష్మి ఆలయానికి తీసుకుపోయి.. వారికి బొట్టు పెట్టించి వారితో అమ్మవారి పాట పాడించే దమ్ముందా? అని ప్రశ్నించారు. తాను టోపీ పెట్టుకునే రోజు వస్తే తల నరుక్కుంటానని చెప్పారు. "నేను హిందువును... టోపీ పెట్టి, దొంగ నమాజ్ చేసి ఇతర మతాలను కించపర్చను" అని వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే మజ్లిస్ వాళ్లు అన్నీ ఎత్తుకొని పోతారని.. మజ్లిస్ రాజ్యం వస్తే ప్రజలు బిచ్చగాళ్లు అవుతారని హెచ్చరించారు. మజ్లిస్ నేతలు చైన్ స్నాచర్లు అని, వాళ్లతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీ గెలిస్తే.. ఆడవాళ్ల మెడలోని మంగళసూత్రాలు కూడా గుంజుకుపోతారని హెచ్చరించారు. పహెల్గాంలో ఉగ్రవాదులు మగవాళ్ల లోదుస్తులను విప్పదీసి.. హిందువులుగా నిర్ధారించుకొని చంపేశారని.. పాకిస్థాన్‌కు మద్దతు పలికేవారు నిజమైన హిందువులేనా? అనే విషయాన్ని ఒకసారి చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. చార్మినార్‌పై కాషాయ జెండా ఎగురవేయడమే తన లక్ష్యమన్నారు. "గతంలో చార్మినార్‌కు రానివ్వబోమని హెచ్చరించారు.

# వన్ విజన్..

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి నియోజకవర్గానికి ఒక సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి, ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. దానికి అనుగుణంగా నిర్ణయాలు వేగంగా తీసుకోవాలి. ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోంది. పౌరుల డేటా అంతా క్రోడీకరించాం. అంగన్వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలి. అవేర్ వ్యవస్థ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని, వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి. డేటా లేక్ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖల సమాచారాన్నీ ఒక్క చోటే క్రోడీకరించి, నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. డేటా ఆధారిత పాలన ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది. సంక్షేమానికి, సుపరిపాలనకు భారీ స్థాయిలో ఖర్చు చేస్తున్నాం. నిధుల వినియోగం సమర్థంగా జరగాలి. గతంలో కులం, స్థానికత, ఆదాయం.. ఇలా వేర్వేరు సర్టిఫికెట్ల కోసం పది రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవలసి వచ్చేది. ఇక ఈ పరిస్థితి మారాలి. ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నప్పుడు ప్రజలను మళ్లీ ఆఫీసులకు రప్పించడం ఎందుకు? కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన డిజి లాకర్ వ్యవస్థను సమర్థంగా వినియోగించాలి.

**తప్పిదాలు జరక్కుండా చూసుకోవాలి**

ఇటీవల కర్నూలులో ప్రమాదం జరిగిన బస్సు యజమానిది ఒక రాష్ట్రం. బస్సును ఆల్టేషన్ చేసింది మరో రాష్ట్రం.. నడిపేది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి. ఈ విషయంలో ఎవరు బాధ్యత తీసుకోవాలనే ప్రశ్న వస్తోంది. శ్రీకాకుళంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది చనిపోయారు. ఒక సంఘటన జరిగిన తర్వాత తప్పులు దిద్దుకోవాల్సి వస్తోంది. ఇలాంటి ఘటనల విషయంలో నిర్దిష్ట ప్రామాణికాలు (ఎస్‌వోపీ) రూపొందించుకుని, మళ్లీ అలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలి. గత పాలకులు అన్ని శాఖల పనితీరునూ దెబ్బతీశారు. ఎక్సైజ్ విభాగంలో తీవ్రమైన అవకతవకలు జరిగితే.. వాటిని సరిచేస్తుంటే.. మళ్లీ మనపై నిందలేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలాంటి అపోహలు, ఆరోపణలు గుప్పించే ప్రయత్నాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. భూ సంబంధ వ్యవహారాల్లో లిటిగేషన్లు పెరుగుతున్నాయి. ఉన్నతాధికారులు సైతం కోర్టుకు వెళ్లే పరిస్థితులు వస్తున్నాయి. ఏఐ వాడితే జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చు. టెక్నాలజీతో ఖర్చులు కూడా తగ్గించవచ్చు.

**తుఫాన్ నష్టాలను తగ్గించాం..**

గడచిన 16 నెలల్లో టెక్నాలజీని అనుసంధానం చేసుకుని, ఒక సమర్థ విధానం తయారు చేసుకున్నాం. ఇటీవల మొంథా తుఫాన్ సందర్భంగా టెక్నాలజీతో రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి, ప్రాణ నష్టాన్ని బాగా తగ్గించగలిగాం. ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం.

**మీ పనితీరు బాగోలేదు!**

కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పూర్తవుతోంది. కొన్ని శాఖల పనితీరు బాగానే ఉన్నా.. మిగిలిన శాఖల పనితీరు మెరుగుపరచుకోవాలి. ప్రతిరోజూ పనిపై దృష్టి పెట్టాలి. అందరూ క్షేత్రస్థాయికి వెళ్లాలి. ప్రతి సమావేశంలోనూ మంత్రులు, కార్యదర్శులు క్షేత్రస్థాయికి వెళ్లాలని నేను చెబుతున్నా, చాలా మంది నుంచి స్పందన లేదు. సాంకేతికత అందుబాటులోకి వచ్చాక కూడా మన పనితీరు మెరుగుపడకపోతే అది మన తప్పే అవుతుంది. కొందరు మంత్రుల వద్ద ఫైళ్లు జీరో పెండెన్సీ ఉంటే మరికొందరి వద్ద ఐదారు రోజుల వరకు పెండెన్సీ చూపిస్తోంది. ఇది సరికాదు. ప్రజల్లో సంతృప్త స్థాయి పెరిగేందుకు కొన్ని విభాగాలు అత్యంత ప్రభావవంతంగా పని చేస్తున్నాయి. శానిటేషన్ విషయంలో ఆర్టీసీ కొంత వెనుకబడిఉంది. రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ శాఖలు మరింత మెరుగవ్వాలి. రిజిస్ట్రేషన్ విభాగం సేవల్లో సంతృప్తి స్థాయి 62-70 శాతానికి చేరింది.

# మరో డిప్యూటీ సీఎం

**బీసీ నేతను ఉప ముఖ్యమంత్రి చేసే యోచనలో కాంగ్రెస్**

**టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు అవకాశం?**

**అదే జరిగితే టీపీసీసీకి కొత్త అధ్యక్షుడు**

**మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకూ అవకాశాలు**

**స్థానిక ఎన్నికల తర్వాత ముహూర్తం**

**ప్రమాదంలో పలువురి మంత్రి పదవులు**

**అజారుద్దీన్ బాటలో చోటు కోసం**

**సీనియర్ నేతల యత్నాలు**



**హైదరాబాద్, నవంబరు 6:** తెలంగాణలోని బీసీలను తమ ఓటు బ్యాంకుగా మలుచుకునే ప్రయత్నాల్లో ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం.. ఆ వర్గానికి చెందిన నేతను డిప్యూటీ సీఎం చేయనుందా? స్థానిక ఎన్నికల తర్వాత మంత్రుల శాఖల్లో సమూల మార్పులు చోటు చేసుకోనున్నాయా? మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణకూ చాన్స్ ఉందా? కొందరు మంత్రుల స్థానే కొత్త ముఖాలను తీసుకునే అవకాశం ఉందా?.. కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ప్రస్తుతం జోరుగా సాగుతున్న చర్చ ఇది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, ఆ తర్వాత జరిగే స్థానిక ఎన్నికల్లో మంత్రుల పనితీరును బట్టి పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానం నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ నమూనాను ప్రచారాస్త్రంగా చేసుకోవాలని నిర్ణయించిన కాంగ్రెస్ అధిష్ఠానం.. విధానపరమైన అంశాలను తెలంగాణలో అమలు చేస్తూ వస్తోంది. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలను పార్టీ ఓటు బ్యాంకుగా మలుచుకునే ప్రయత్నాల్లో భాగంగా బీసీ రిజర్వేషన్ అంశాన్ని తెరపైకి తెచ్చింది. అధిష్ఠానం ఆదేశాల మేరకు కులగణన చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లులను ఆమోదించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం చట్టపరంగా, న్యాయపరంగా ప్రయత్నించింది. వీటితోపాటు బీసీ వర్గానికి చెందిన నేతకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి ఆ వర్గానికి మరింత దగ్గరవ్వాలనే ఆలోచనలో కాంగ్రెస్ అధిష్ఠానం ఉందని చెబుతున్నారు. ఎస్సీ వర్గం నుంచి భట్టివిక్రమార్క ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్నారు. దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులుగా కొనసాగుతున్నారు. బీసీల నుంచి పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్నారు. వీరికి అదనంగా మరొకరిని డిప్యూటీ సీఎంగా తీసుకుంటే బీసీలకు మరింత ప్రాధాన్యమిచ్చినట్టు అవుతుందని, ఎస్సీలతోపాటు బీసీలు కూడా ఓటుబ్యాంకుగా నిలుస్తారని అధిష్ఠానం అంచనా. ఈ క్రమంలో ప్రస్తుతం టీపీసీసీ చీఫ్‌గా ఉన్న మహేషకుమార్‌గౌడ్‌ను మంత్రివర్గంలోకి తీసుకుని డిప్యూటీ సీఎం హెూదా కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే మహేషగౌడ్‌కు డిప్యూటీ సీఎం హెూదా కల్పిస్తే.. టీపీసీసీకి కొత్త చీఫ్‌ను నియమించవచ్చునని చెబుతున్నారు. స్థానిక ఎన్నికల తర్వాత మంత్రుల శాఖల్లో సమూలంగా మార్పులు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నిజానికి, మంత్రుల పనితీరుపై ఇప్పటికే ప్రగతి నివేదికలు అందించిన అధిష్ఠానం తదుపరి సమీక్ష నాటికి పనితీరు మెరుగుపరుచుకోవాలని లేదంటే చర్యలు తప్పవని పలువురికి స్పష్టం చేసింది. కానీ, మంత్రుల శాఖల్లో సమూలంగా మార్పులు తీసుకురావాలన్న నిర్ణయానికి అధిష్ఠానం వచ్చిందని అంటున్నారు. స్థానిక ఎన్నికల లోపు పనితీరు మెరుగుపరుచుకోకుంటే పునర్వ్యవస్థీకరణా చేపట్టి కొందరు మంత్రుల స్థానే కొత్తవారిని తీసుకోనున్నట్లూ చెబుతున్నారు. మరోపక్క, మంత్రివర్గంలో చోటు కోసం ఇప్పటికే కొందరు నేతలు ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు సమాచారం. బీసీ కోటాలో ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలిసింది. చట్టసభల్లో సభ్యత్వం లేకున్నా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చినట్లుగా.. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన తమకూ మంత్రివర్గంలో స్థానం కల్పించాలంటూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన బీసీ నేతలు అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది. ముషీరాబాద్ నుంచి పోటీ చేసి ఓటమిపాలైన అంజన్ కుమార్ యాదవ్, ఎల్బీనగర్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన మధుయాష్కీగౌడ్ ఈ మేరకు ప్రయత్నాల్లో ఉన్నట్లు చెబుతున్నారు. ఎస్టీ లంబాడా కోటాలో ఎమ్మెల్యేలు బాలూ నాయక్, రామచంద్రునాయక్ కూడా తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు వినికిడి.

## ఆర్టీసీ బస్ ప్రారంభం.. ప్రజాల్లో ఆనందం

**రాయికల్-మీడియా టుడే-నవంబర్ 6:**




జగిత్యాల జిల్లా కేంద్రం నుండి రాయికల్ పట్టణానికి రాత్రి 9గంటల తర్వాత బస్ పునరుద్ధరించడం మండల ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. గతంలో రాత్రి సమయంలో నడిచే అర్టిసి బస్సు కొన్ని నెలల క్రితం నిలిపివేయడంతో ప్రయాణికు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి, శాసనసభ్యులు సంజయ్ కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన సంఘ నాయకుల చొరవతో అర్టిసి అధికారులు బస్సు పునరుద్ధరణ చేశారు. బస్సు ప్రారంభం కావడంతో వ్యాపారులకు, విద్యార్థులకు రాత్రి ప్రయాణ ఇబ్బందులు తొలగిపోయాయి. ఎప్పటికి రాత్రి 9 గంటల తర్వాత బస్ నడపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల పక్షపాతి డాక్టర్ మధుశేఖర్‌చే రూ.100లకే వైద్యం

**నిజామాబాద్** : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సిటీలో కీర్తిగాంచిన ఎం.జె హాస్పిటల్ లో ఇక నుంచి వైద్యం కోసం మూడు వందలు గాకుండా కేవలం "వంద రూపాయలకే" ట్రీట్మెంట్ ఉంటుందని ఆసుపత్రి సుప్రీమొ రాష్ట్ర ప్రఖ్యాత డాక్టర్ బద్దం మధుశేఖర్ హెలన్ చేశారు. బహుశా మన తెలంగాణ రాష్ట్రంలో ఇది తోలిసారై ఉంటుంది. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రకటనై ఉండొచ్చు. ఇంతేగాకుండా బీంగల్ వాసులకు ఉచితంగా వైద్యం చేస్తానంటూ మరో బంపర్ ప్రకటన చేశారు. విటాన్నింటిని తన 62వ జన్మదినం సందర్భంగా నవంబర్ 3న బర్త్ డే గిఫ్ట్ గా హెలాన్ చేశారు. ఐతే విచిత్రమేమిటాంటే వంద 100రూపాయలు కూడా కాకుండా ప్రజలకు "మొత్తం ఉచితంగా" సేవలు అందించాలని తనుకు ఉందని అన్నారు.

# వరద ముప్పు నుంచి కాపాడిన హైడ్రాకు ప్రజల కృతజ్ఞతల వెల్లువ




**హైదరాబాద్, నవంబర్ 06**
నగరంలో వరద ముప్పు నుంచి అనేక కాలనీలను తప్పించిన హైడ్రా వ్యవస్థకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అమీర్‌పేట, శ్రీనివాస్‌నగర్, గాయత్రీ నగర్, కృష్ణనగర్, అంబేద్కర్‌నగర్ ప్రాంతాల నివాసితులు ర్యాలీలు నిర్వహించి హైడ్రా అధికారులకు అభినందనలు తెలిపారు. మైత్రివనం వద్ద ప్లకార్డులు ప్రదర్శించి, వరదలతో అతలాకుతలమైన తమ కాలనీలను రక్షించినందుకు హైడ్రాను కొనియాడారు. అంటే 5 సెంటీమీటర్ల వర్షం పడ్డా నీట మునిగిపోయే అమీర్‌పేట ప్రాంతం, ఇప్పుడు 15 సెంటీమీటర్ల భారీ వర్షానికి కూడా నీరు నిలవకుండా మారిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. భూగర్భ పైపులైన్లలో పేరుకున్న పూడికను హైడ్రా పూర్తిగా తొలగించడంతో సమస్య సర్వం సిద్ధైందని తెలిపారు. అంబేద్కర్‌నగర్‌లో డ్రైనేజీ రోడ్లపై పారే సమస్య కూడా హైడ్రా జోక్యంతో పరిష్కారమైందని నివాసితులు పేర్కొన్నారు. హైడ్రా వ్యవస్థ ప్రవేశపెట్టడంలో, సమస్య పరిష్కారంపై పర్యవేక్షణలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ప్రజలు అభినందించారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ పలు మార్లు పరిశీలించి చర్యలు తీసుకోవడం వల్లే ఈ ఫలితం సాధ్యమైందని వారు అభిప్రాయపడ్డారు. ఇదిలాఉంటే, ప్యాట్నీ నాలా విస్తరణతో ఏడెనిమిది పైకాలనీలకు వరద ముప్పు తొలగింది. పాయిగా కాలనీ, ప్యాట్నీ కాలనీ, విమాననగర్, బీహెచ్‌ఈఎల్ కాలనీ, ఇందిరమ్మ నగర్ తదితర ప్రాంతాల ప్రజలు ర్యాలీగా వచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ప్యాట్నీ వద్ద 70 అడుగుల నాలా 15–18 అడుగులకు కుంచించుకుపోవడంతో దశాబ్దాల సమస్య తలెత్తిందని, హైడ్రా చర్యలతో మళ్లీ అసలు వెడల్పుకు విస్తరించడంతో సమస్య శాశ్వత పరిష్కారమైందని పేర్కొన్నారు. 30 ఏళ్లుగా వర్షం పడితే వాహనాలు, ఇళ్ల సామాన్లు మునిగిపోయి భారీ నష్టాలు వచ్చేవని నివాసితులు గుర్తు చేసుకున్నారు. ఫిర్యాదు చేసిన వెంటనే హైడ్రా స్పందించి పరిష్కారం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన రామోజీ గ్రూప్ చైర్మన్



**హైదరాబాద్, నవంబర్ 06**
తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి ని రామోజీ గ్రూప్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ నెల 16న జరగనున్న 'రామోజీ గ్రూప్ ఫౌండేషన్ డే' వేడుకల సందర్భంగా నిర్వహించే "రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు" ప్రదానోత్సవానికి ముఖ్యమంత్రిని ప్రత్యేక అతిథిగా రావాలని కోరారు. సీఎం ని ప్రగతిభవన్‌లో కలిసి వేడుకల ఏర్పాట్లు, కార్యక్రమ ప్రధానాంశాల గురించి కిరణ్ వివరించారు. రామోజీ గ్రూప్ సమాజం, మీడియా, విద్య, సేవారంగాల్లో చేస్తున్న సేవలను సీఎం అభినందించినట్లు సమాచారం.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ హైప్

## నవీన్ యాదవ్ విజయం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటింటి ప్రచారం



**హైదరాబాద్, నవంబర్ 06**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేడెక్కుతున్న వేళ, కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ఊపు తెచ్చేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ యూసుఫ్‌గూడ డివిజన్‌లో విస్తృతంగా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. శ్రీకృష్ణ నగర్ ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. జనం నుంచి వచ్చిన స్పందన ఉత్సాహాన్నిచ్చిందని వెల్లడించారు. ప్రచారంలో భాగంగా పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రస్తుత ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న పలు కీలక సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, వాటిని కొనసాగించేందుకు కాంగ్రెస్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. "ప్రజల కోసం చేసేది, మాట ఇచ్చి నిల బెట్టేది కాంగ్రెస్ మాత్రమే" అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మహిళలు, యువకులు, వృద్ధుల నుంచి వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, పలు నిబంధనలను ఎంచక్కా వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్కరికి 6 కిలోల సన్నబియ్యం కుటుంబాలకు అందజేస్తోందని గుర్తుచేశారు. అదేవిధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ ?500కి, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి పథకాల వివరాలు మహిళలకు, వృద్ధులకు ప్రత్యేకంగా తెలిపారు. ప్రచారం సందర్భంగా స్థానిక ప్రజల నుంచి వచ్చిన స్పందన కాంగ్రెస్‌కు అనుకూలంగా కనిపించింది. ప్రాంత ప్రజలు తమ సమస్యలను పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ రోడ్లు, డ్రైనేజీ, నీటి సమస్యలపై కూడా చర్చ జరిగింది. స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ తరఫున తక్షణ చర్యల కోసం హామీ ఇచ్చారు. తరువాత కాపు సంఘ నాయకుల నివాసంలో అల్పాహార సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాపు సంఘాల ప్రతినిధులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఏకగ్రీవ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం సంఘం నుండి ప్రతి ఇంటికీ ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. నవీన్ యాదవ్ విజయమే జూబ్లీహిల్స్ అభివృద్ధికి పునాది అవుతుందని వారు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం క్రమంగా ముమ్మరమవుతోంది. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రముఖ నాయకులు పాల్గొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# అనుమతిని రద్దు చేశారని బండి సంజయ్ విమర్శలు



**హైదరాబాద్, నవంబర్ 06**
కేంద్ర గృహ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనుకున్న బోరబండ మహాసభకు అనుమతిని తొలుగా ఇచ్చి మధ్యాహ్నం 1 గంటకు అకస్మాత్తుగా రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యమేనా లేదా రజాకార్ విధానం అంటూ ప్రశ్నించారు. బండి సంజయ్ ఆరోపణల ప్రకారం పోలీసులను AIMIM ఆదేశాల్లో హస్తకంపాలయ్యాయన్నారు. ప్రజల విజ్ఞప్తిని లేదుగా, బీజేపీ పెరుగుదల వల్ల భయపడుతున్నారా అని ప్రభుత్వం ప్రశ్నించాలని కోరారు. అనుమతికి సంబంధించి విచిత్ర మార్పు జరగడంతో తక్షణ కారణాల గురించి అధికా రుల వివరణ కోరారు. అనుమతి లేకపోయినా శాంతిపూర్వకంగా బోరబండ వచ్చి మాట్లాడే నిర్ణయం తీసుకున్నట్లు బండి సంజయ్ వెల్లడించారు. "నన్ను హఠాత్తుగా ఆపగలరా? బీజేపీ పెద్ద యుద్ధాలను తెలివిగా ఎదుర్కొంది, నేనూ సరే" అని పోస్టులో పేర్కొన్నారు. ఆయన బీజేపీ కార్యకర్తలను ఈ సాయంత్రం పూర్తి బలంతో బోరబండ చేరలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులు, నిర్వాహకుల నుంచి అధికారిక వ్యాఖ్య లేదు. ఎన్నికా ఉపక్రమాల నేపథ్యంలో అనుమతుల విషయంలో వచ్చే వివాదాలు కొనసాగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొన్న సజ్జనార్

## హైదరాబాద్ సిటీ పోలీసు బృందంతో సాధన



హైదరాబాద్, నవంబర్ 06
హైదరాబాద్ సిటీ పోలీసు బృందంతో కలిసి ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నట్లు వీ.సీ. సజ్జనార్, తెలిపారు. టీజీపీఏ (తెలంగాణ పోలీస్ అకాడమీ)లో జరిగిన ప్రాక్టీస్‌లో పాల్గొనడం ఎప్పుడూ ఉత్సాహాన్నిస్తుందని, మళ్లీ షూటింగ్ రేంజ్‌కు వెళ్లి బుల్స్‌ఐను హిట్ చేయడం థ్రిల్లింగ్‌గా అనిపించిందని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. సజ్జనార్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా పోలీసు దళాల్లో ఆ యుధ వినియోగ నైపుణ్యాల అభి వృద్ధి, శిక్షణలో నిరంతర సాధన ప్రాధాన్యతను మరొకసారి రుజువు చేసినట్లుగా పోలీసులు అభిప్రాయపడ్డారు.

# గౌడ్ సమాజ సబలీకరణ లక్ష్యంగా హైదరాబాద్‌లో

# బీజేపీ ఓబీసీ మోర్చా ఆత్మీయ సమ్మేళనం

## సంఘటిత శక్తిగా మారి రాజకీయాల్లో ముందుకు రావాలంటూ పిలుపు




**హైదరాబాద్, నవంబర్ 06**
హైదరాబాద్ మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గౌడ్ సామాజిక ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వ హించారు. గౌడ్ సమాజానికి రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత ప్రాతిని ధ్యం కల్పించేందుకు, సమా జాన్ని పార్టీతో అనుసంధా నించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సమ్మేళనానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నాగం రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్న వారికి ఉద్దేశించి మాట్లాడారు. గౌడ్ సమాజం శ్రమజీవి వర్గమని, రాష్ట్ర అభివృద్ధిలో ఈ వర్గం పాత్ర విశేషమని పేర్కొన్నారు. నాయకులు మాట్లాడుతూ, గౌడ్ సమాజ అభివృద్ధికి బీజేపీ కృతనిశ్చయంతో పనిచేస్తుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వర్గానికి ప్రత్యేక పథకాలతో శ్రేయస్సు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సమాజ ప్రముఖులు గౌడ్ వర్గానికి ప్రభుత్వ, రాజకీయ వ్యవస్థల్లో తగిన ప్రాధాన్యం దక్కాలని అభిప్రాయపడ్డారు. ఓటు హక్కును వినియోగించే సమయంలో సంక్షేమం, అభివృద్ధి, విద్యావకాశాలు, ఉపాధి సృష్టి వంటి అంశాలను ప్రాధాన్యంగా చూడాలని సూచించారు. సమ్మేళనం ముగింపు సందర్భంగా సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతతో ముందుకు సాగితేనే శక్తివంతమైన నాయకత్వాన్ని తయారు చేయగలమని పార్టీ నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్.డి. రావు, అదిలాబాద్ ఎమ్మెల్యే మరియు శాసనసభాపక్ష ఉపనేత పాయల్ శంకర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.వి.జీ, మాజీ ఎంపీ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సయ్య గూడ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనందగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# తన్నీరు సత్యనారాయణ రావు దశదినకర్మలో పాల్గొన్న కేటీఆర్ పుష్పాంజలి ఘటించి నివాళి



**హైదరాబాద్, నవంబర్ 06**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి దివంగత తన్నీరు సత్యనారాయణ రావు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కేటీఆర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సత్యనారాయణ రావు సేవలు, విలువలు, క్రమశిక్షణ హరీష్ రావు ప్రజా సేవలో ప్రతిఫలిస్తున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. కార్యక్రమానికి పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# సెంటిమెంట్ అన్నిసార్లూ పనిచేయదు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి విమర్శలు



**హైదరాబాద్, నవంబర్ 06**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సెంటిమెంట్ రాజకీయాలు అన్ని సమయాల్లో పనిచేయవని, ప్రజలు అభివృద్ధి, పాలనను పరిశీలించి ఓటు వేస్తారని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ లో 30 నుంచి 50 వేల ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రచార సభలో మాట్లాడిన కోమట ిరెడ్డి, దివంగత నేత పీజేఆర్ కుటుంబానికి బీఆర్ఎస్ చూపించిన వ్యవహారశైలిని ఎత్తిచూపారు. "పీజేఆర్ చనిపోయినప్పుడు, ఆయన భార్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి మూడు గంటలు పట్టింది. అప్పుడు వారి సెంటిమెంట్ ఏమైంది? నిజంగా సెంటిమెంట్ పనిచేస్తే కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనే బీఆర్ఎస్ గెలిచి ఉండేది" అంటూ వ్యాఖ్యానించారు. ఇప్పుడు బీఆర్ఎస్ సెంటిమెంట్ కార్డు ఆడినా, ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కాంగ్రెస్ పాలనకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారని, "మా ఓటు కాంగ్రెస్‌కే" అని స్పష్టంగా చెబుతున్నారని తెలిపారు. "ఒక్క జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే 20 వేల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశాం. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిన ఈ ప్రక్రియ ఎన్నికల తర్వాత వెంటనే పునఃప్రారంభిస్తాం. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలు అందిస్తాం" అని హామీ ఇచ్చారు. కొంత మంది నేతలు 'కారు కావాలా? బుల్డోజర్ కావాలా?' అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని ఎద్దేవా చేసిన కోమటిరెడ్డి, "ఇక్కడ కారు గుర్తుకే దిక్కులేదు" అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ను రౌడీ షీటర్ అంటున్నారనే విమర్శలపై ఆయన స్పందిస్తూ, "దమ్ముంటే కేటీఆర్ ఒక్క ఎఫ్ఐఆర్ అయినా బయటపెట్టాలి" అని సవాల్ విసిరారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ ఘన విజయం సాధించబోతుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం రాష్ట్ర రాజకీయాలకు దిశానిర్దేశం చేస్తుందని కోమటిరెడ్డి పునరుద్ఘాటించారు.

# ఆధునిక హంగులతో రూపుదిద్దుకుంటున్న నల్గొండ రైల్వే స్టేషన్

## 80 శాతం పనులు పూర్తయ్యాయి : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి





**నల్గొండ, నవంబర్ 06**
అమృత్ భారత్ పథకంలో భాగంగా తెలంగాణలో ఆధునిక సౌకర్యాలతో పునరాభివృద్ధి జరుగుతున్న 40 రైల్వే స్టేషన్లలో నల్గొండ రైల్వే స్టేషన్ ఒకటిగా నిలుస్తోంది. ఈ ప్రాజెక్టు పురోగతిని గురించి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సోషల్ మీడియాలో వివరించారు.

సుమారు ?17 కోట్ల వ్యయంతో పునర్నిర్మాణం జరుగుతున్న నల్గొండ రైల్వే స్టేషన్‌లో 80 శాతం పనులు పూర్తయ్యాయి. స్టేషన్‌ను ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

పునరాభివృద్ధి పనుల్లో విస్తృతంగా అప్‌గ్రేడ్‌లు చేపడుతున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల రద్దీ, భద్రత, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ప్లాట్‌ఫారంల విస్తరణ, ఆధునిక వేటింగ్ హాల్స్, డిజిటల్ డిస్‌ప్లేలు, లిఫ్టులు, ర్యాంపులు, పార్కింగ్ సదుపాయాల మెరుగుదల, పచ్చదనం పెంపుదల వంటి పనులు జరుగుతున్నట్లు సమాచారం. పనులు పూర్త య్యాక నల్గొండ రైల్వే స్టేషన్ ప్రయాణికులకు ప్రపంచ స్థాయి అనుభవం అందించే లా రూపుదిద్దుకోనుందని కిషన్ రెడ్డి తెలిపారు.

# చీమలే నా చావుకు కారణం...

## - మైర్మెకోఫోబియా వ్యాధితో వివాహిత ఆత్మహత్య - పాపని జాగ్రత్తగా చూసుకోండి.. నన్ను క్షమించండి





**సంగారెడ్డి నవంబర్ 06:**
చీమలు నన్ను బతకని వ్వవు.నా చావుకు కారణం చీమలు వాటి ని చూసి . నేను వెళ్లిపోతున్నా... పాపను బాగా చూసుకోండి అంటూ ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ సీఐ నరేశ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంచిర్యా లకు చెందిన చిందం శ్రీకాంత్, మనీషా (25) దంపతు లు, వారి మూడేళ్ల పాప అనికా అమీన్ పూర్ మున్సి పాలిటీ పరిధిలో నవ్య కాలనీలో నివాసముంటు న్నారు. రెండున్నర ఏళ్ల కింద ఉద్యోగ నిమిత్తం శ్రీకాంత్ కుటుంబంతో కలిసి హైదరా బాద్కు వచ్చి ఇక్కడ నివాస ముంటున్నారు. అయితే మనీషాకు చిన్నప్పటి నుంచి చీమలకు భయపడే మైర్మెకో ఫో బియా అనే వ్యాధి ఉంది. నిన్న భర్త శ్రీకాంత్ ఆఫీసు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి రాగా లోపల నుంచి గడియ పెట్టి ఉంది. స్థాని కులు సహాయంతో డోర్ను పగలగొట్టి చూడగా సీలింగ్ ఫ్యాన్కు మనీషా చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె పక్కనే దొరికిన లేఖలో చీమలు భరించడం తన వల్ల కావడం లేదని, అందుకే చని పోతున్నానని పేర్కొంది. కూతురు అనికాను జాగ్రత్తగా చూసుకోమని చెప్తూ వదిలి వెళ్తున్నం దుకు క్షమించాలని భర్తను వేడుకుంది. అన్నవరం, తిరుపతి హుం డీలో రూ.1,116 వేయ డంతో పాటు ఎల్లమ్మ తల్లికి ఒడి బియ్యం పోయాలని లేఖలో తెలిపింది. ఎప్పుడూ వినని సమస్యతో మహిళ ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా విషాదం నింపింది. భర్త శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# జేఎన్‌యూ ఎన్నికల్లో 'లెఫ్ట్' క్లీన్‌స్వీప్.. ఏబీవీపీకి ఘోర పరాభవం..!

ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం ఎన్నిక ల్లో వామపక్ష సంఘాలు జయభేరి మోగించాయి. బీజేపీ విద్యార్థి సంఘమైన ఏబీవీపీ ని సున్నాకే పరిమితం చేస్తూ ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేశాయి. మంగళవారం జరిగిన ఎన్నికల్లో లెఫ్ట్ సంఘాలు మద్దతిచ్చిన అభ్యర్థులే నాలుగు సెంట్రల్ ప్యానెళ్లను గెలుచుకున్నారు. అధ్యక్ష పదవికి అదితి మిశ్రా ఎంపికవ్వగా.. ఉపాధ్యక్షుడిగా కీజాకుట్ గోపిక బాబు గెలుపొందారు. జేఎన్‌యూలో విద్యార్థి సంఘాల ఎన్నికలపై ఎప్పటిలానే దేశం మొత్తం దృష్టి సారించింది. ఈసారి కూడా లెఫ్ట్ సంఘాలు, ఏబీవీపీల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందని భావించారు. బ్యాలెట్ విధానంలో మంగళవారం ముగిసిన ఎన్నికల్లో విద్యార్థిలోకం ఏకపక్ష తీర్పునిచ్చింది. గురువారం వెల్లడించిన ఫలతాలు లెఫ్ట్ సంఘాల ఆధిపత్యాన్ని మరోసారి చాటాయి.

# ఏడేండ్ల పోరాట ఫలితం

ఇద్దరికి మించి పిల్లలుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను ఎత్తివేస్తూ గత నెల 23న రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఆమోదించడం హర్షణీయం. రాష్ట్రంలో స్థానికసంస్థల ఎన్నికల్లో పోటీచేసే వారికి ఇద్దరు పిల్లల నిబంధన సెక్షన్: 21/3. చట్టం, 1995, మే 31 (2018)ను రద్దు కోసం ఏడేండ్లుగా పోరాటం చేస్తున్నాను. నా ఏడేండ్ల పోరాటం ఇన్నాళ్లకు విజయం సాధించినందుకు ఆనందంగా ఉన్నది.ఇద్దరికి మించి పిల్లలున్న నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత నా లాంటి ఇద్దరికంటే ఎక్కువ పిల్లలున్న తల్లిదండ్రులకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో పలు రాజకీయ పార్టీలలో మేం కార్యకర్తలుగానే మిగిలిపోయాం. ఇంకో విచిత్రమేమంటే.. రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, రాజ్యసభ సభ్యులకు, మంత్రులకు, ముఖ్యమంత్రి, గవర్నర్ లాంటి చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే, పదవులు అనుభవించే వీళ్లకు జనాభాను నియంత్రించవలసిన అవసరం లేదట. ఎంతమంది పిల్లలున్నా వీరు ఎన్నికల్లో యథేచ్ఛగా పోటీ చేయవచ్చు, పదవులు అనుభవించవచ్చట. ఈ చట్టాన్ని నాటి పాలకులు తమకు చుట్టంగా మార్చుకున్నారు. కానీ, ఎలాంటి చట్టాలు చేసే అవకాశం లేని వార్డుమెంబర్లు, సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, నీటి తీరువా, డైరెక్టర్, చైర్మన్ పదవులకు పోటీ చేసేవారు మాత్రమే రాష్ట్ర జనాభాను తగ్గించాలంటూ దురుద్దేశంతో దుర్మార్గపు జీవో జారీచేయటం విడ్డూరం. ఈ జీవో కారణంగా ఎంతోమంది యువతీ యువకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అర్హతను కోల్పోయారు. పోటీచేయడం కోసం రేషన్‌కార్డ్‌లో ముగ్గురు పిల్లలు కలిగినా ఇద్దరే పిల్లలున్నారని చెప్పి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసినవారు కోకొల్లలు. మూడోసారి భార్య గర్భం దాల్చితే అబార్షన్లు చేయించినోళ్లూ ఉన్నారు. మూడో సంతానాన్ని అమ్ముకున్నోళ్లూ ఉన్నారు. ఇంకొందరు ఇద్దరు పిల్లల తర్వాత కు.ని. ఆపరేషన్లు చేయించుకున్నోళ్లూ ఉన్నారు. అలా కు.ని. చేయించుకున్న వాళ్లు తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటాలు చేసినవారే. వారు గ్రామాల్లో పోటీచేస్తే సునాయాసంగా గెలిచే సత్తా ఉన్నప్పటికీ పిల్లల నిబంధన ఉండటంతో ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశాన్ని వాళ్లు కోల్పోయారు. నేనే కాదు, నాతో పాటు చాలామందే రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని కోల్పోయారు. మా లాంటి దౌర్భాగ్య స్థితి రాబోవు తరాలవారికి రాకూడదనే ఉద్దేశంతోనే నేను స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని కల్పించాలని పోరాడాను. ఇద్దరు పిల్లల నిబంధనను ఖండించాను. రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని ఎత్తివేయాలని పోరాడాను. ఎంతోమంది నన్ను పరోక్షంగా, ప్రత్యక్షంగా బెదిరించారు కూడా. ఎందుకంటే నాలాంటి వాళ్లకు అవకాశం వస్తే వాళ్లు ఎన్నికల్లో పోటీ చేసినా ఓడిపోతారనే భయం వాళ్లకు పట్టుకున్నది. 2024, అక్టోబర్ 13 నుంచి 15 వరకు నా స్వగ్రామంలో మూడు రోజుల పాటు ఆమరణ దీక్ష చేశాను. రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలుగాలనే ఉద్దేశంతో రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ 2025, అక్టోబర్ 14వ తేదీన ఒక రోజు దీక్ష చేశాం. అదేవిధంగా జీఓ రద్దు కోసం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లు పెట్టాం. కంటికి నిద్రలేని ఎన్నో రాత్రులను గడిపాను. ఇద్దరు పిల్లల నిబంధనను రద్దుచేయాలని నేను ఎక్కని మెట్టు లేదు. మొక్కని మనిషి లేడు. ఈ సందర్భంలో మా దీర్ఘకాలిక సమస్య పరిష్కారంపై కోసం కొందరు సానుకూలంగా స్పందిస్తే, కొందరు హేళనలు చేశారు. అయినా ఎక్కడా వెరవలేదు. 30 ఏండ్ల కిందట చంద్రబాబు మాపై మోపిన గుదిబండను ఎలాగైనా తొలగించుకోవాలనే కంకణం కట్టుకొని పట్టు వదలని విక్రమార్కుడి వలె పోరాడి విజయం సాధించాను. ఆ పోరాట ఫలమే ఇద్దరు పిల్లల జీవో ఎత్తివేత. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎందరూ పిల్లలున్నా పోటీ చేయచ్చనే ప్రకటన మాలాంటి వారికి ఎంతో ఊరటనిచ్చింది. ఇద్దరికి మించి పిల్లలున్నవాళ్లు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాలని ఈ సందర్భంగా ఆకాంక్షిస్తున్నాను. ఈ ఏడేండ్ల పోరాటం నేపథ్యంలో నాకు సహకరించిన వాళ్లందరికీ ధన్యవాదాలు.

# జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీతను ఆశీర్వదించాలి

## బీఆర్ఎస్ నేతలు

పటాన్ చెరు, నవంబర్ 6: అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కిందని, అన్ని వర్గాలకు మేలు చేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఉప ఎన్నికల్లో ఆశీర్వదించాలని పటాన్ చెరు బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా గురువారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూమ్, ఆసరా పింఛన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాలు కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమయ్యాయని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఒక్కటై మాగంటి సునీతను గెలిపించి, అభివృద్ధి కోసం బలమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, జిన్నారం వెంకటేశ్ గౌడ్, రాజేశ్, భీంరావు, రామకృష్ణ , సందీప్ గోస్వామి, మహేశ్, సన్నీ, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో ఫైనల్.. ప్రపంచ కప్ వేదికలు ఇవే..!




మహిళల వన్డే వరల్డ్ కప్ పోటీలకు ఆతిథ్యమిచ్చిన భారత్, శ్రీలంక మరో మెగా టోర్నీ నిర్వహణకు సిద్ధమవుతున్నాయి. వచ్చే ఏడాది పురుషుల టీ20 ప్రపంచ కప్‌టోర్నీకి హోస్ట్‌లుగా ఎంపికైన ఇరుదేశాల్లోని వేదికలు వచ్చేశాయి. మెగా టోర్నీకి సమయం సమీపిస్తున్న వేళ గురువారం అంతర్జాతీయ క్రికెట్ మండలి వరల్డ్ కప్ మ్యాచ్‌ల కోసం స్టేడియాలను ఖరారు చేసింది. ఫిబ్రవరి 7న విశ్వ క్రీడా సమరం ప్రారంభం కానున్న నేపథ్యంలో భారత్‌లో ఐదు, లంకలోని రెండు నగరాలను ఎంపిక చేసింది ఐసీసీ. పొట్టి ప్రపంచ కప్ బెర్తులు ఖరారు కావడంతో త్వరలోనే ప్రపంచ కప్ పూర్తి షెడ్యూల్‌ను ఐసీసీ విడుదల చేయనుంది. టోర్నీకి అర్హత సాధించిన 20 జట్లలో వేటిని ఏ గ్రూప్‌లో ఉంచాలి? ఏ మ్యాచ్‌లు ఎక్కడ ఆడించాలి? అనే విషయంపై కసరత్తు చేస్తున్న ఐసీసీ గురువారం వేదికలను ప్రకటించింది. శ్రీలంకతో కలిసి సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నప్పటికీ ప్రేక్షకాదరణ దృష్ట్యాలో భారత్‌కే పెద్దపీట వేసింది ఐసీసీ. ప్రధాన నగరాలైన అహ్మదాబాద్, కోల్‌కతా, ఢిల్లీ, చెన్నై, ముంబైలో వరల్డ్ కప్ మ్యాచ్‌లకు ఎంపిక చేసింది. శ్రీలంక విషయానికొస్తే.. కొలంబో, క్యాండీ టోర్నీకి వేదిక కానున్నాయి. ఫిబ్రవరి 7న జరుగబోయే ఆరంభ పోరుకు వేదికైన అహ్మదాబాద్‌లోనే మార్చి 8న ఫైనల్ జరుగనుంది. అయితే.. బీసీసీఐ, పాక్ బోర్డు అంగీకరించినందున పాకిస్థాన్ జట్టు మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో ఆడించనున్నారు. ఒకవేళ పాక్ టీమ్ ఫైనల్ చేరితే అహ్మదాబాద్‌లో కాకుండా మ్యాచ్ నిర్వహించడం ఖాయం. ఈ టోర్నీకి భారత్, శ్రీలంక ఆతిథ్య జట్లుగా క్వాలిఫై అయ్యాయి. నిరుడు జరిగిన ప్రపంచ కప్‌లో టాప్-7లో నిలిచిన అఫ్గనిస్థాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, యూఎస్‌ఏ, వెస్టిండీస్‌లకు నేరుగా బెర్తు దక్కింది. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ ఆధారంగా ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్ అర్హత సాధించాయి. ఆఫ్రికా క్వాలిఫయర్స్ ద్వారా నమీబియా, జింబాబ్వే వరల్డ్ కప్ బరిలోకి వచ్చాయి. యూరప్ క్వాలిఫయర్స్‌లో అదరగొట్టిన ఇటలీ, నెదర్లాండ్స్.. అమెరికన్ క్వాలిఫయర్స్ నుంచి కెనడాలు క్వాలిఫై అయ్యాయి. ఇక చివరి క్వాలిఫయర్ టోర్నీ అయిన తూర్పు ఆసియా పసిఫిక్ నుంచి ఒమన్ నేపాల్ యూఏఈలు ప్రపంచ కప్‌లో పోటీపడే అవకాశాన్ని పట్టేశాయి. వరల్డ్ కప్ బరిలోని జట్లు : భారత్, శ్రీలంక (ఆతిథ్య దేశాలు), ఆస్ట్రేలియా, అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, యూఎస్‌ఏ, వెస్టిండీస్, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్, కెనడా, ఇటలీ, నెదర్లాండ్స్, నమీబియా, జింబాబ్వే, నేపాల్, ఒమన్, యూఏఈ.

# సర్.. మీ స్కిన్‌కేర్ రొటీన్ ఏంటి..?

### అని ప్రశ్నించిన స్టార్ ప్లేయర్.. ప్రధాని సమాధానం ఇదే..




మహిళల వన్డే వరల్డ్‌కప్ గెలిచిన హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత బృందం బుధవారం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమ్మాయిలతో ప్రధాని మోదీ సరదాగా ముచ్చటించారు. ప్రతి ప్లేయర్‌తో సంభాషించి వారి వద్ద నుంచి అనేక విషయాలను రాబట్టారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీకి ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ప్రధానితో సంభాషణ సందర్భంగా టాపార్డర్ బ్యాటర్ హర్లీన్ డియోల్ ఓ ఆసక్తికర ప్రశ్న అడిగింది. 'మీ స్కిన్ ఎప్పుడూ చాలా గ్లోగా కనిపిస్తుంది. మీ స్కిన్‌కేర్ రొటీన్ ఏంటి సర్..?' అని ప్రశ్నించింది. ఈ ప్రశ్నతో అక్కడ నవ్వులు విరబూశాయి. ఇక ఊహించని ఈ ప్రశ్నకు ప్రధాని తొలుత ఆశ్చర్యపోయారు. 'నేను వాటి గురించి అంతగా ఆలోచించను' అంటూ సమాధానమిచ్చారు.

# అక్షర్, సుందర్ ధాటికి కుప్పకూలిన ఆస్ట్రేలియా..

### పొట్టి సిరీస్ ఆధిక్యంలో టీమిండియా..!



ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ కోల్పోయిన భారత జట్టు పొట్టి సిరీస్‌లో ముందంజ వేసింది. కీలకమైన నాలుగో టీ20లో సమిష్టి ప్రదర్శనతో ఆతిథ్య జట్టును చిత్తుగా ఓడించింది. శుభ్‌మన్ గిల్ (46) సాధికారిక ఇన్నింగ్స్‌కు అక్షర్ పటేల్ (21 నాటౌట్ 2-20) ఆల్‌రౌండ్ షో తోడవ్వగా ఆసీస్‌ను 48 పరుగుల తేడాతో మట్టికరిపి ంచింది. లక్ష్య ఛేదనలో ఆరంభం నుంచి తడబడిన కంగారూ టీమ్.. సుందర్ (3-3) విజృంభణతో 119కే ఆలౌటయ్యింది. భారీ విజయాన్ని అందుకున్న టీమిండియా ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. పేస్, బౌన్సీ పిచ్‌లతో ప్రత్యర్థులను బోల్తా కొట్టించే ఆస్ట్రేలియాను స్పిన్ అస్త్రంతో దెబ్బకొట్టింది భారత జట్టు. సిరీస్‌లో కీలకమైన నాలుగో టీ20లో భారీ స్కోర్‌తో కంగారూలకు పరీక్ష పెట్టిన టీమిండియా.. ఆ తర్వాత బంతితో చెలరేగింది. టాపార్డర్ శుభారంభం ఇచ్చినా.. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు అక్షర్ పటేల్(2-20), వాషింగ్టన్ సుందర్(3-3)లు తిప్పేయగా ఆతిథ్య జట్టు బ్యాటర్లు వరుసగా డగౌట్ చేరారు. పవర్ హిట్టర్ స్టోయినిస్(17)ను సుందర్ ఎల్బీగా వెనక్కి పంపగా ఆసీస్ ఓటమి ఖాయమైంది. భారత్ నిర్దేశించిన 168 పరుగుల భారీ ఛేదనలో ఆస్ట్రేలియా కు ఆదిలోనే అక్షర్ పటేల్ షాకిచ్చాడు. దంచికొడుతున్న డేంజరస్ ఓపెనర్ మాథ్యూ షార్ట్(25)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. దాంతో.. పరుగులు వద్ద ఆతిథ్య జట్టు తొలి వికెట్ కోల్పోయింది. మొదట అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో రివ్యూ తీసకొని టీమిండియా అతడి వికెట్ సాధించింది. ఆతర్వాత వచ్చిన జోష్ ఇంగ్లిస్(10) బుమ్రా ఓవర్లో రెండు బౌండరీలు బాదాడు. దాంతో.. పవర్ ప్లేలో వికెట్ నష్టానికి ఆసీస్ 48 పరుగులు చేసింది. ఆ తర్వాతి ఓవర్లోనే ఇంగ్లిస్ అక్షర్ పటేల్ ఓవర్లో బౌల్డ్ కాగా.. దూకుడుగా ఆడుతున్న కంగారూ కెప్టెన్ మిచెల్ మార్ష్(30)ను దూబే ఔట్ చేసి పెద్ద బ్రేకిచ్చాడు. అతడి ఓవర్లో పెద్ద షాట్ ఆడిన మార్ష్ బౌండరీ వద్ద అర్ష్‌దీప్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. 70కే మూడు వికెట్లు పడిన వేళ టిమ్ డేవిడ్(14), ఫిలిప్పే(10) లు జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, వీరిద్దరూ స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. డేంజర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్(2)ను వరుణ్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను టీమిండియా వైపు తిప్పాడు. సుందర్ ఓకే ఓవర్లో స్టోయినిస్(17)ను ఎల్బీగా.. బార్ట్‌లెట్‌ను రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. బుమ్రా ఒక వికెట్ తీయగా.. సుందర్ ఓవర్లో జంపా గిల్ చేతికి చిక్కగా కంగరూ టీమ్ 119కే ఆలౌటయ్యింది. 48 పరుగుల తేడాతో గెలుపొందిన భారత్ సిరీస్ లో 2-1తో ముందంజ వేసింది.

**గిల్, అక్షర్ పోరాడగా..**

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు శుభారంభం లభించినా సద్వినియోగం చేసుకోలేదు. మిడిలార్డర్ చేతులెత్తేగా టీమిండియా నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి167 పరుగులు చేసింది.

# మంధానకు రికార్డు ధర..

## వరల్డ్ కప్ స్టార్లకు షాకిచ్చిన ఫ్రాంచైజీలు..!





మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ కోసం భారత క్రికెటర్లను ఫ్రాంచైజీలు భారీ ధరకు రీటైన్ చేసుకున్నాయి. విశ్వవిజేతగా అవతరించిన టీమిండియాలోని సభ్యులైన స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్‌ల బ్యాండు వాల్యూ పెరగడమే కాదు రీటైన్ ధర కూడా కోట్లకు చేరింది. స్వదేశంలో ముగిసిన వరల్డ్ కప్‌లో చెలరేగి ఆడిన మంధానను రూ.3.50 కోట్ల రికార్డు ధరకు ఆర్సీబీ రీటైన్ చేసుకుంది. వరల్డ్ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికైన దీప్తి శర్మ ను యూపీ వారియర్స్ వదిలేసింది.

ఆశ్చర్యమేమిటంటే.. ముంబై ఇండియన్స్ తమ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(రూ.2.2 కోట్లు)ను కాదని నాట్ సీవర్ బ్రంట్(రూ.3.50కోట్లు)కు పెద్ద మొత్తం కట్టబెట్టింది. నవంబర్ 27న మెగా వేలం జరుగనున్న నేపథ్యంలో ఏ ఫ్రాంచైజీ వద్ద ఎంత సొమ్ము ఉంది? ఎవరెవరు వేలంలోకి వస్తున్నారు? అనేది చూద్దామా. మహిళా క్రికెట్‌కు కొత్త హంగులు తెచ్చిన డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్‌కు ముందే ఆసక్తి రేపుతోంది. వేలంపాటకు సమయం దగ్గరపడడంతో బుధవారం ఫ్రాంచైజీలు రీటైన్ ప్లేయర్ల జాబితాను వెల్లడించాయి. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ గరిష్టంగా ఐదుగురిని రీటైన్ చేసుకోగా.. గత మూడు సీజన్లలో ప్లే ఆఫ్స్ చేరలేకపోయిన యూపీ వారియర్స్ మాత్రం ఒక్కరినే అట్టిపెట్టుకుంది. జట్టులోని స్టార్ ప్లేయర్లు దీప్తి శర్మ, అలీసా హేలీతో పాటు ప్రపంచ కప్‌లో చెలరేగిన పేసర్ క్రాంతి గౌడ్‌ను సైతం వద్దనుకుంది. శ్వేతా షెరావత్‌ను మాత్రమే రీటైన్ చేసుకున్న యూపీ స్పిన్నర్ సోఫీ ఎకిల్‌స్టోన్, ఆసీస్ ఆల్‌రౌండర్ గ్రేస్ హ్యారీస్‌లను సైతం వదిలేసింది.

**జెమీమాకు 2.2కోట్లు**

వరల్డ్ కప్ సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై అజేయ శతకంతో భారత్‌ను గెలిపించిన జెమీమా రోడ్రిగ్స్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ అట్టిపెట్టుకుంది. ఫైనల్లో బ్యాటుతో, బంతితో రాణించిన ఓపెనర్ షఫాలీ వర్మతో పాటు జెమీమాను రూ.2.2కోట్లకు ఢిల్లీ అట్టిపెట్టుకుంది. ప్రపంచకప్‌లో అదరగొట్టిన దక్షిణాఫ్రికా పేసర్ మరిజానే కాప్, ఆస్ట్రేలియా పేసర్ అనాబెల్ సథర్‌లాండ్‌లను సైతం రూ.2.2కోట్లకే రీటైన్ చేసుకుంది. రెండుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మాత్రం కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను రూ.2.5కోట్లకే కొనసాగించింది. కానీ, ఇంగ్లండ్ నాయకి, ఆల్‌రౌండర్ నాట్ సీవర్ బ్రంట్ కు ఏకంగా రికార్డు స్థాయిలో రూ.3.50కోట్లు ముట్టజెప్పింది. అలానే.. వరల్డ్ కప్‌లో మెరిసిన అమన్‌జోత్ కౌర్ సైతం కోటి కొల్లగొట్టింది. విధ్వంసక ఓపెనర్ హేలీ మాథ్యూస్‌ను ముంబై రూ.1.7కోట్లకు అట్టిపెట్టుకుంది. రెండో సీజన్ ఛాంపియన్ అయిన ఆర్సీబీ స్టార్ ప్లేయర్లను అట్టిపెట్టుకుంది. మంధానకు రూ.3.50కోట్లు, వరల్డ్ కప్‌లో ఫినిషర్‌గా దంచేసిన రీచా ఘోష్ కు 2.75కోట్లు ఖరారు చేసింది. ఆసీస్ ఆల్‌రౌండర్ ఎలీసా పెర్రీని రూ.2 కోట్లకు రీటైన్ చేసుకున్న ఆర్సీబీ.. ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్‌ను రూ.60 లక్షలకు కొనసాగించింది. మరోవైపు గుజరాత్ జెయింట్స్ అష్ గార్డ్‌నర్(రూ.3.5కోట్లు), బేత్ మూనీ(రూ.2.5కోట్లు)లను మాత్రమే అట్టిపెట్టుకుంది. వరల్డ్ కప్‌లో 571 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచినా లారా వొల్వార్డ్ట్‌ను సైతం గుజరాత్ వదిలేసింది.

**ముంబై ఇండియన్స్ :**

నాట్ సీవర్ బ్రంట్ (రూ.3.5 కోట్లు), హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ.2.5 కోట్లు), హేలీ మాథ్యూస్(రూ.1.7కోట్లు), అమన్‌జోత్ కౌర్(రూ.1.0కోట్లు), జి. కమలిని(రూ.50 లక్షలు). ప్రస్తుతం ముంబై పర్స్‌లో 5.75 కోట్లు ఉన్నాయంతే.

**ఢిల్లీ క్యాపిటల్స్ :**

జెమీమా రోడ్రిగ్స్,(రూ.2.2 కోట్లు) షఫాలీ వర్మ(రూ.2.2 కోట్లు), మరినే కాప్(రూ.2.2 కోట్లు), అనాబెల్ సథర్‌లాండ్(రూ.2.2 కోట్లు), నిక్కీ ప్రసాద్ అన్‌క్యాప్డ్(రూ.50 లక్షలు). ఢిల్లీ పర్స్‌లో రూ.6.75 కోట్లు ఉన్నాయి.

**యూపీ వారియర్స్ :**

శ్వేతా షెరావత్ (రూ.50 లక్షలు). పర్స్‌లో 14.5 కోట్లు ఉన్నాయి.

**ఆర్సీబీ :**

స్మృతి మంధాన(రూ.3.5 కోట్లు), రీచా ఘోష్ (రూ.2.75కోట్లు), ఎలీసా పెర్రీ(రూ.2 కోట్లు), శ్రేయాంక పాటిల్(రూ.60లక్షలు)లను మాత్రమే రీటైన్ చేసుకుంది. పర్స్‌లో 6.15 కోట్లు ఉన్నాయి.

**గుజరాత్ జెయింట్స్ :**

బేత్ మూనీ(రూ.3.5కోట్లు), అష్ గార్డ్నర్(రూ.2.5 కోట్లు). పర్స్‌లో రూ.9 కోట్లు ఉన్నాయి.




Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత.

మండల అభివృద్ధి అధికారి అద్వైత.

## జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు డా. ఏ. మధు.

తొవ్వ ప్రతినిధి ఖానాపూర్, నవంబర్ 06,



బాల్య వివాహాలు చేయడం ఒక మూఢనమ్మకమని దానిని అరికట్టడం మన అందరి బాధ్యత అని మండల అభివృద్ధి అధికారి అద్వైత మరియు జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు ఏ. మధు పిలుపునిచ్చారు. ఖానాపూర్ మండలంలోని చైతన్య మహిళ మండల సమాఖ్య భవనంలో బాల్య వివాహాల పైన ఖానాపూర్ మండల గ్రామస్థాయి వీవోఏ లకు మరియు గ్రామ సమైక్య అధ్యక్ష కార్యదర్శులకు షేర్ ఎన్జీవో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ మరియు జిల్లా బాలల సంక్షేమ పరిరక్షణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అద్వైత మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని బాల్యవివాహాల వల్ల జీవితాలు చిద్రమవుతాయని చిన్నతనంలోనే వివాహం చేయడం వల్ల వారి భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడుతుందని, తెలిసి తెలియని వయసులో కుటుంబం, బరువు, బాధ్యతలు మోయవలసి వచ్చి, వారి ఉజ్వల భవిష్యత్తు నాశనం అవుతుందని, బాల్య వివాహలను ఎవరు కూడా ప్రోత్సహించవద్దని పిలుపునిచ్చారు. బాలల సంక్షేమ సమితి సభ్యులు ఏ మధు మాట్లాడుతూ బాల్య వివాహాలు హాలు జరిగించిన, ప్రోత్సహించిన, సహకారం అందించిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు కావడమే కాకుండా రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. జిల్లా వన్ స్టాప్ సెంటర్ సఖి అడ్మిన్ శ్రీలత మాట్లాడుతూ సరైన వివాహ వయసు వచ్చిన తర్వాతనే వివాహం జరిపించాలని, బాలల హక్కులకు అవరోధం కల్పించకుండా బాలల అభివృద్ధికి సహకరించాలని, ఒకవేళ ఎవరైనా బాల్యవివాహాలు జరుపుతున్నట్లు సమాచారం తెలిస్తే 1098 లేదా 100 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. %ఝ్రావీ% రమాదేవి మాట్లాడుతూ గ్రామస్థాయిలో కిషోర్ బాలికలతో స్నేహ సంఘాలు ఏర్పాటు చేశామని, స్నేహ సంఘాల ద్వారా బాల్య వివాహాల పైన బాల కార్మికుల పైన బాలికల ఆరోగ్యము మరియు అభివృద్ధి పైన చర్చ -గోష్టి లు జరుపుతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య మండల సమాఖ్య అధ్యక్షురాలు తుడి ప్రభావతి, మండల సమైక్య పాలకవర్గం మరియు సీసీలు పద్మ, కరుణ, నూరున్నిస బేగం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఔట్రీచ్ వర్కర్ రాజుల సుమన్, షేర్ ఎన్జీవో ప్రతినిధి జన్ను ప్రభాకర్, మరియు వివోఏలు , అన్ని గ్రామాల నుండి వచ్చిన గ్రామ సమైక్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కుర్సం సమ్మక్క ఆశయాలను కొనసాగిద్దాం.

-సిపిఐ(ఎంఎల్)రాష్ట్ర నాయకులు కే.అనంత రెడ్డి.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 6:బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామంలో కుర్సం అశోక్ మాతృమూర్తి కుర్సం సమ్మక్క అనారోగ్యంతో ఈ నెల 27న రామచంద్రపురంలో మరణించారు.కుర్సం సమ్మక్క సంతాపసభ గురువారం రామగుండాల గ్రామంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సంతాప సభలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర నాయకులు కే.అనంత రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కుర్సం సమ్మక్క కు పది మంది సంతానానికి జన్మనిచ్చారు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్నప్పుడే భర్త మరణంతో పది మంది సంతానంలో ఆరుగురు పిల్లలు చిన్న వయస్సులోనే మరణించారు.అయినా ధైర్యంతో పిల్లలకి ఏలోటు రాకుండా కాయకష్టం చేసి పోషించింది.తన సంతానంలో చిన్న వాడు అయిన కుర్సం అశోక్ చిన్న వయస్సులోనే విప్లవ బాట పట్టి ప్రతిఘటన ఉద్యమాలలోకి వెళ్ళి రహస్య దళాలలో 40సంవత్సరాలకు పైగా పనిచేశాడు.సమ్మక్క చిన్న కుమారుడు అశోక్ విప్లవోద్యమంలో రహస్య దళాలలో పని చేస్తున్న సమయంలో ప్రభుత్వం,పోలీసులు సమ్మక్కను ఆనేక నిర్భందాలకు,చిత్రహింసలకు గురిచేశారు.అయినా అదరకుండా,బెదరకుండా ప్రతిఘటనా దళాలను,పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిందని అన్నారు.కుర్సం సమ్మక్క తన చివరి శ్వాస వరకు సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీకి,ప్రతిఘటనా రహస్య దళాలకు తన సహాయ సహకారాలను అందించిందని ఆయన అన్నారు.కుర్సం సమ్మక్క ఏ ఆశయం కోసం అయితే పని చేసిందో ఆ ఆశయాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఆయన అన్నారు.ఇంకా ఈ సంతాప సభలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్,మాస్ లైన్ జిల్లా నాయకులు ,పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోత్ ఊక్లా,ఖమ్మం జిల్లా కార్యదర్శి పొలూరి శ్రీనివాస్,జిల్లా నాయకురాలు ఊకే పద్మ,పంగా రవి.ఇఫ్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మదార్,ఐకమ్స్ నాయకులు బాణాల వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ,ప్రజాసంఘాల రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు బి.వెంకటేశ్వర్లు ,రామచంద్రు ,కవిత,కే.భాస్కర్ రెడ్డి,కోరం వెంకటేశ్వర్లు,ఆరెం కోటమ్మ,నారాయణ, బుజ్జయ్య ,నాగయ్య, బాలయ్య, జ్యోతి, వసంత, అరుణ ,జనార్ధన్, వెంకన్న,గణేష్ అనిల్,హన్మా తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

కేసముద్రం సిఐ పి.సత్యనారాయణ..





**తొవ్వ,కేసముద్రం ,నవంబర్ 06:**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం సిఐ పి. సత్యనారాయణ అన్నారు. గురువారం కేసముద్రం మండలంలోని కల్వల మోడల్ స్కూల్లో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఇంటర్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్ట్ టైం జాబ్ మోసాలు,నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫారం మోసాలు,ఇతర ఆన్లైన్ లో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పదంగా అనిపించినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 100 కి డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్సై క్రాంతి కిరణ్, సెకండ్ ఎస్సై నరేష్, ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్, బ్లూ కోర్ట్ సిబ్బంది రజిత,రాజేందర్,రాంజీ,ఉపాధ్యాయులు రమేష్ , సోమయ్య, నరసయ్య,కృష్ణానాయక్ ,స్కూల్ విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఇర్సులాపురం ఆశ్రమపాఠశాల విద్యార్థుల ఎంపిక.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 6.

ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన క్రీడా పోటీలు కొత్తగూడ మండలంలో నిర్వహించారు. ఈ క్రిడల్లో ఇస్లాపురం ఆశ్రమ పాఠశాల నుండి అండర్ 17 క్రీడా విభాగంలో విద్యార్థులు 18 మంది సెలెక్ట్ అయ్యారనీ ఫిజికల్ డైరెక్టర్ వాలు తెలిపారు.అండర్ 17 వాలీబాల్ 5 గురు, అండర్ 14 వాలీబాల్ 2, అండర్ 17 ఖో-ఖో 2, అండర్ 14 ఖో-ఖో 1, అండర్ 17 కబడ్డీ 2, అండర్ 14 కబడ్డీ 2, క్యారమ్స్ 2,చెస్ 2, మొత్తం 18 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు సెలెక్ట్ అయ్యారని పీడీ వాలు నాయక్ తెలిపారు.విద్యార్థులు సెలెక్ట్ అవ్వడానికి కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, వార్డెన్ లాలయ్య,పాఠశాల సిబ్బందినీ అభినందించారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి

ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి




తొవ్వ,కేసముద్రం,నవంబర్ 06:

అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాలో గురువారం ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సంవత్సరాల తరబడి అద్దెలు చెల్లిస్తూ నివాసం ఉంటున్నారని తెలిపారు. అలాంటివారికి ఇందిరమ్మ ఇల్లు రాక ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇందిరమ్మ పథకం కోసం తొలుత గ్రామసభల్లో లబ్ధిదారులను ఎంపిక చేశారని, అయితే వారిని పక్కన పెట్టి ఇందిరమ్మ కమిటీ సూచించిన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు ఆరోపించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు దక్కలేదని తెలిపారు. అర్హులను పక్కన పెట్టి ఇందిరమ్మ కమిటీల సభ్యులకు అనుకూలంగా ఉన్న వారిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి, గ్రామసభల్లో తీర్మానం ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్, బానోత్ సుగుణ, బుర్ర శ్రీదేవి, వాంకుడోత్ లక్ష్మి, దరంసోత్ సునీత, దరంసోత్ మున్ని, బానోత్ సుధాకర్, గుగులోత్ చక్రి, బానోత్ శంకర్, వాంకుడోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధి గ్రామాల్లో నేడు విద్యుత్ అంతరాయం.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 6:

నేడు బయ్యారం మండలం కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో - 7/11/2025. శుక్రవారం ఉ.10 నుంచి సా.4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ఏఈ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. కంబాలపల్లి సబ్ స్టేషన్ మరమ్మాత్తులు,గ్రామాల్లో విద్యుత్ తీగల మరమ్మతులు,నూతన పోల్స్ వేయడం వంటి పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు,గ్రామాల ప్రజలు సహకరించాలని వారు కోరారు.

# వీరభద్ర స్వామి సన్నిధిలో క్రీడలు,

## ఆటలతో ఆరోగ్యం క్రీడలతో ఉపాధి,

## నైపుణ్యం ఉన్న ఆటగాలను గుర్తించాలి,

## క్రీడలనుంచే మానసిక ఒత్తిడి పోతుంది

## జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్ నాయక్,

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 6,**

క్రీడలతోటి మానసిక వత్తిడి విద్యార్థులు తొలగించుకోవచ్చని వీరభద్ర స్వామి సన్నిధిలో క్రీడలు నిర్వహించడం చాలా ఆనందగా ఉందని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్కూల్ ప్లే గ్రౌండ్లో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ గిరిజన విద్యార్థులకు అండర్ 14 అండ్ 17 డివిజన్ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. అనంతరం విద్యార్థినీలు నృత్య ప్రదర్శనలతో,కోలాటాలతో వారికి ఘన






స్వాగతం పలికారు.సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ స్థాయి క్రీడలను జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ గిరిజన పాఠశాల ఏడు గిరిజన వసతి గృహాలు ఐదు పాఠశాల ల నుండి 350 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందఅన్నారు. ఈ క్రీడలలో విజయప్రదంలో నడిపిస్తున్న ప్రధానోపాధ్యాయులను,పిటి లను ఆయన అభినందించారు.అనంతరం ఆటలలో గెలిచిన విద్యార్థినీలు కు బహుమతులు అందజేశారు. అనంతరం వారిని ఉపాధ్యాయులు,పీటీలు శాలువాతో సత్కరించారు.నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ఎన్నుకుంటే జిల్లా పేరు రాష్ట్రస్థాయిలో వారు నిలుపుతారని పిటీ లను కోరారు.అదేవిధంగా క్రీడల ద్వారా విద్యార్థినీ,విద్యార్థులు ఎంతో దృఢంగా శక్తివంతంగా ఆరోగ్యంగా ఉంటారని క్రీడల ద్వారా ఉద్యోగాలు వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన అన్నారు.ఈ క్రీడలు అనంతరం ఎంపికైన వారికి జోనల్ స్థాయిలో లో క్రీడా పోటీలలో నిర్వహిస్తారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారమైన ఆహారాన్ని ఏర్పాటు చేసినందున ప్రభుత్వ గిరిజన పాఠశాల హాస్టల్ వారిని అభినందించారు.డివిజన్ స్థాయి కబడ్డీ,కోకో,వాలీబాల్,చెస్,అథ్లెటిక్స్ క్రీడలలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏ సీ ఎం వో రాములు, జి సి డి ఓ విజయ, స్పోర్ట్స్ ఆఫీసర్ సిహెచ్ కొమ్మాలు, జిల్లా సెక్రెటరీ పి. అనిల్ కుమార్, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బాబు, హెచ్ డబ్ల్యు ఓ సునీత,సక్రు, కిషన్,పద్మ,కురవి ఆలయ మాజీ చైర్మన్ మేక దామోదర్ రెడ్డి, పీడీలు,పీటీలు శంకర్, అశోక్, సాంబయ్య, రాజన్న, సుదర్శన్, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను ఆదుకోవాలి. డీలర్లపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత.

నర్సంపేట, నవంబర్ 06, తొవ్వ న్యూస్:



నర్సంపేట డివిజన్ ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డీలర్ సాగర్. ప్రస్తుతం హమాలీ పనిచేయుచున్న కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్న డీలర్ పై చర్యలు తీసుకోవాలని, రేపు హైకోర్టు హమాలీ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నర్సంపేట శాసనసభ నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి ని కలిసి ఈ క్రింది వివరాలను వివరించిన ఏఐఎఫ్టియు (న్యూ ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం. నర్సంపేట డివిజన్ ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డీలర్ శ్రీనివాసు వద్ద నర్సంపేట పట్టణానికి చెందిన మెరుగు జనార్దన్ హమాలీ పెద్దమనిషి ఆధ్వర్యంలో గల హమాలీ కూటు, గత ఏడు సంవత్సరములుగా హమాలీ పనులు చేయటం జరుగుచున్నది. గత పది రోజుల క్రితం పై కంపెనీల యాజమాన్యం శ్రీనివాసు డీలర్ ను తొలగించి నూతనముగా వరంగల్ పట్టణానికి చెందిన సాగర్ అనే వ్యక్తికి నర్సంపేట డివిజన్ డీలర్షిప్ ఇవ్వటం జరిగినది. సాగర్ డీలర్ షిప్ తీసుకున్నా అనంతరం గత ఏడు సంవత్సరములుగా పనిచేయుచున్న బాలాజీ గోదాము లీజును రద్దు చేసుకొని, నూతన గోదాం మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని తోట కిరణ్ కుమార్ గోదామును లీజుకు తీసుకోవడం జరిగినది. తేదీ 22 అక్టోబర్ 2025 నుండి మీ పాత హమాలీలు మా వద్ద పనిచేయటానికి వీలు లేదు అని చెబుతూ, బీహార్ హ మాలి కార్మికుల ద్వారా పనులు చేసుకొనుటకు ప్రయత్నం చేయడం జరుగుచున్నది. ఇలాంటి పరిస్థితుల్లో గత ఏడు సంవత్సరములుగా పై మూడు సిమెంట్ కంపెనీలలోని నర్సంపేట డీలర్షిప్ వద్ద పనిచేయుచున్న 40 మంది హమాలీ కార్మికులకు ఉపాధి లేకుండా పోయి. కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నది. ఈ హమాలీ కార్మికులు గత కొన్ని సంవత్సరములుగా చేయుచున్న హమాలీ పనులపై హక్కు మాదే కనుక మా పనులు మాకు కల్పించాలని కోరుతూ ఈరోజు శ్రీయుత గౌరవనీయులైన అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆఫ్ వరంగల్ గారికి పై మూడు సిమెంట్ కంపెనీలకు సంబంధించిన నర్సంపేట డీలర్స్ అయినా శ్రీనివాసులు సాగరులపై చర్యలు తీసుకొని సజావుగా మా కార్మికుల హమాలీ పనులు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకొని మా కార్మికుల హక్కులను కాపాడాలని ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ బుర్ర ఆనంద్ ఈర్లపైడి భూమా అశోక్ బర్ల గౌరయ్య, మరియు ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు హమాలీ కూట్ పెద్దమనిషి మెరుగు జనార్దన్, ఇప్ప బాబు, కుమారస్వామి, ఐలయ్య, రమేషు, నర్సింగం, రవి శ్రీనివాస్, శంకర్, లింగయ్య, రణధీర్ పాల్గొన్నారు

## రామన్నపేట భవిత సెంటర్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు

### హాజరైన బత్తుల గణేష్

యాదాద్రి జిల్లాబీరామన్నపేట, తొవ్వ ప్రతినిధి: నవంబర్ 06:



రామన్నపేట మండల కేంద్రంలోని భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మనొన్యాయ్ కార్యక్రమంలో భాగంగా లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్ హాజరై లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులకి కల్పించే వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి, విద్యార్థులకి, రిసోర్స్ పర్సన్ తో చర్చించి, లీగల్ సెల్ ఉపయోగాలు తెలిపారు. అక్కడ విద్యార్థులకి ఉన్న ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, పెన్షన్, బ్యాంక్ అకౌంట్ లకి సంబంధించి ఉన్న సమస్యలు పరిష్కారం కోరారు. అనంతరం అక్కడి విద్యార్థులకి చేస్తున్న ఫిజియోథెరపీ సౌకర్యం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ రిసోర్స్ పర్సన్ జంగమ్మ, ఫిజియోథెరపీస్ట్ శ్వేత, విద్యార్డులు ఉన్నారు.

## రాజకీయ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మౌన దీక్ష

యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 6 :

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం మిలటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రాజకీయ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. బీసీల ఉద్యమానికి రాజకీయాలకు అతీతంగా కలసి రావాలని వారు డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం తాడోపేడో తేల్చుకోవడానికి బీసీ సోదరులు అవసరమైతే త్యాగాలకు సిద్ధపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి గాజుల ఆంజనేయులు మెరుగు వెంకటేశం ఈర్లపల్లి ముత్యాలు, నానచర్ల రమేష్సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ నాయకులు బొడిగె సుదర్శన్ సుద్దాల సాయికుమార్ బీసీ నాయకులు వేల్పుల యాద మల్లయ్య నాన్నంచర్ల రమేష్ బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు ఉద్యమకారుడు జోగు అంజయ్య ఎమ్మార్పీఎస్ మండల

## TGMS ఆరుట్ల పాఠశాలలో నడుస్తున్న ఆధార్ అప్డేషన్ సెంటర్ ని సందర్శించిన మండల విద్యా అధికారి రాందాస్ ఎం ఈ ఓ

తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 6




మంచాల మండలం ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ స్కూలును సందర్శించిన ఎంఈఓ రాందాస్ సార్ అక్కడ సదుపాయాలను అలాగే ఏమి కావాలను ప్రిన్సిపల్ను అడిగి తెలుసుకున్నారు అలాగే విద్య మీద స్టడీ ఎలా జరుగుతుందని కూడా ఎంక్వయిరీ చేయడం జరిగింది స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ మేడం ఆపరేటర్ ప్రసాద్ ప్రజా గళం భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో నిత్యం అన్నదాన కార్యక్రమం

### మాజీ ఎంపిటిసి గురు స్వామి శ్రీనివాస్



**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 5**

అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులు అదే విధంగా దూర ప్రాంతాల నుంచి వచ్చేటటువంటి భక్తులు మహిళలు ఎవరున్నా అన్నప్రసాదానికి ఇబ్బంది పడకుండా ఆరుట్ల గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నిరంతరంగా 51 రోజులపాటు రోజు 12 గంటల నుంచి మూడు గంటల వరకు అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుంది. అయ్యప్ప స్వామి అన్నప్రసాదని స్వీకరించి స్వామివారి కరుణ కటాక్ష వీక్షణాలకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాం

## యువతకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ

## బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన రహమత్ నగర్ యువత



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధిబీ నవంబర్ 5**

జూబ్లీహిల్స్ నియెజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా రహమత్ డివిజన్ పరిధిలో ఇందిర నగర్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు శివ (స్వామి) 100 మంది యువకులు గురువారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి , రహమత్ నగర్ డివిజన్ ఇంచార్జ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో నేడు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం, జీవోల ప్రకారం గీతపనివారల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## గీతపనివారల జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 6 :




గీత పనివారల కు చెల్లించాల్సిన 13 కోట్ల ఎక్స్ గ్రేషియో బకాయిలను వెంటనే విడుదల చేయాలని గురువారం రామన్నపేట మండల కేంద్రంలోని యంఆర్ఓ ఆఫీసు ముందు రామన్నపేట గీత పని వారలసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ, గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్గ్రేషన్ 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఇవ్వాలని, తాత్కాలికంగా గాయపడిన వారికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, మెడికల్ బోర్డు విధానం రద్దు చేయాలని, ప్రభుత్వ సివిల్ సర్జన్ పర్యవేక్షణలో సర్టిఫికెట్లు అందజేయాలని, ప్రతి సొసైటీకి టిఎఫ్టిలకు గ్రామాల పునాదిగా వనం పెంపకాలకు 560 జీవో ప్రకారం ఐదు నుండి పది ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ప్రమాదవశాత్తు గీత పనివారలు చనిపోయినట్లయితే అతని భార్యకు వెంటనే పెన్షన్ ఇవ్వాలని, 50 ఏండ్లు నిండిన గీత వృత్తిదారులు ఫించను వెంటనే మంజూరు చేయాలని, గీతపనివారల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలను వృత్తి పునాదిగా వర్తింపజేసి విద్యా వైద్య గృహ వసతి, విదేశీ విద్యను అభ్యసించుటకు కావలసిన ఆర్థిక సహకారం అందించాలని బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలని బడుగు బలహీన వర్గాల కోసం జీవితం అంకితం చేసిన ప్రఖ్యాత స్వాతంత్ర సమరయోధుడు మూడుసార్లు యంఎల్ఏ గా, రెండుసార్లు పార్లమెంటు సభ్యులుగా ఉండి దివంగతులైన శ్రీ కీర్తిశేషులు బొమ్మగాని ధర్మ బిక్షం జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని, ట్యాంకు బండిపై హైదరాబాదు నగరంలో కంచు విగ్రహం ఏర్పాటు చేయాలని, జయంతి వర్ధంతులను ప్రభుత్వం నిర్వహించాలని, భువనగిరి మండలం నందన గ్రామంలో నీరా పరిశ్రమను వెంటనే ఏర్పాటు చేయాలని. ప్రతి మండలంలో నీరా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ యంఆర్ఓ కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత పనివారలసంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, గీతపనివారల సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, కొమ్మాయిగూడెం గీతపనివారల నాయకులు బాలగోని నర్సింహ్మ, బత్తుల సత్తయ్య, చెరుకు శివరాజ్, నోముల వెంకటేశ్, కూనూరు నర్సింహ్మ, పల్లె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఆదర్శ పాఠశాలలో" సైబర్ జాగ్రత్త దివాస్" కార్యక్రమం నిర్వహణ

**ఎస్సై చిర్రా రమేష్ బాబు**



తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 06

సైబర్ మోసాల పట్ల విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ ఉద్యోగాల పేరుతో వాట్సాప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ మెసేజ్ లతో విద్యార్థినీ విద్యార్థులను వలలో వేసుకొని వ్యక్తిగత చిరునామాను సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. యాప్ లలో పెట్టుబడులు పెట్టండి ఇంటి వద్ద నుంచి సంపాదించండి అని మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా యువత ఆన్లైన్ యాప్ వలలో పడి ప్రాణాలు పోగొట్టుకోవద్దని హితవు పలికారు. ఆన్లైన్లో రకరకాల యాప్లు వస్తున్నాయని వాటిని నమ్మవద్దన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అంటూ ఇటీవల మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సంబంధిత కరపత్రాలు అందించడం జరిగిందని వాటిని గ్రామాల్లోని మీ తల్లిదండ్రులతో పాటు రైతులు, కూలీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అపరిచితులకు ఓటీపీలు చెప్పడం బ్యాంక్ అకౌంట్ లతో పాటు ఆధార్ కార్డులను అందించవద్దన్నారు. అలాంటి మోసాలు యాప్ లను గమనించి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఎలాంటి సమస్యల కైనా పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపాల్ ఉపేందర్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో అవగాహన సదస్సు



యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :నవంబర్ 6:

రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరీనా అధ్యక్షతన గురువారం



విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రామన్నపేట ఎక్సైజ్ ఎస్ఐ శంకర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాజం మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతుగా వారు మారి, పక్క వారిని మార్చే విధంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్ల వల్ల కుటుంబాలు రొడ్డుపాలు చేయవద్దని, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకునే ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రహీమున్నిస, సిబ్బంది హెడ్ రావుజీ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించాలి

యాదాద్రి జిల్లా: భువనగిరి: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 6




భువనగిరి పట్టణం సింగన్నగూడెం లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే అప్పజెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రోజున సిపిఐ భువనగిరి పట్టణ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యాలయంలో చింతల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సమావేశానికి దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు నిర్వహించి పేదల ప్రక్షాన నిలబడుతుందని నేటికీ దేశంలో చెక్కుచెదరని పార్టీ ఉంది అంటే అది సిపిఐ మాత్రమేనని ఆయన అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఖమ్మం బహిరంగ సభ జయప్రదం కోసం హైదరాబాద్ నుండి బస్సు జాతా ప్రారంభమై ఈనెల 20 21 న యాదాద్రి భువనగిరి జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా పార్టీ శ్రేణులు, ప్రజానాట్యమండలి కళాకారులు, స్వాగతం పలికి బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సీనియర్ నాయకులు చొప్పరి సత్తయ్య, కోర సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :నవంబర్ 6

రామన్నపేట మండల పరిధిలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన గోర్ల సాలమ్మ భర్త అయిన గోర్లా మల్లయ్య వయస్సు: 75 సంవత్సరాలు. గొర్లు కాసుకుంటూ ఉండేవాడు. ఈనెల 5 న బుధవారం ఉదయం పశువులను మేపడానికి వ్యవసాయ బావికి వెళ్లాడు, సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెతికారు. అతని జాడ తెలియలేదు. గురువారం ఉదయం 06:00 గంటలకు గర్దాసు శ్రీను వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్ తో మల్లయ్య, గేదె తో పాటు మృతి చెందారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని రామన్నపేట ఎస్సై డి నాగరాజు తెలిపారు

# ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు

తొవ్వ,కేసముద్రం,నవంబర్ 06:



నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని సెయింట్ జాన్ హైస్కూల్లో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా ఎంఈఓ కాలేరు యాదగిరి పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ఈనెల 8, 9 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జోన్ అధ్యక్షులు జోగుడాంగయ్య, ట్రస్మా బాధ్యులు గంజి వీరేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలికంగా గుంతలు పూడ్చిపిచ్చిన క్వారీ యాజమాన్య రామస్వామి.



తొవ్వ,కేసముద్రం,నవంబర్ 06:

మండలం లోని కాట్రపల్లి గ్రామంలో అర్పణ పల్లి నుండి కాట్రపల్లికి రోడ్డు మార్గం గత వర్షాల వల్ల పూర్తిగా గుంతల మయం అయిపోయింది. దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడడం రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించడం జరిగింది. తాత్కాలికంగా గుంటలు పూడ్చడానికి స్థానిక క్వారీ యాజమాన్య, రామస్వామి సహకారంతో గుంటలు పూడ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్ సారు, కారోబార్ బాల్య, జల్లె మహేష్, వంశీ, ప్రశాంత్, గుండెపాక మాణిక్యం, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలు పరిశీలన



**తొవ్వ, నరసింహులపేట, నవంబర్. 06:**

తుఫాను దెబ్బ తిన్న పంటల పరిశీలన: ప్రభుత్వం తక్షణమే రైతులకు అండగా నిలబడాలి – అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్ తుఫాను ఉద్రిక్తతలతో రైతుల పంటలు దెబ్బ తిన్న సందర్భంగా, అఖిల భారత రైతు కూలి సంఘం తొర్రూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నరసింహులపేట మండలం బొజ్జనపేట గ్రామంలో ప్రభావిత పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా తొర్రూరు డివిజన్ అధ్యక్షులు చిర్రాయకన్నా మాట్లాడుతూ, రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, వాటికి గిట్టుబాటు ధర (ఎంఎస్పి – కనీస మద్దతు ధర) అందించాలని, ఫసల్ బీమా పథకాన్ని (పంట బీమా పథకం) వెంటనే వర్తింపర్చాలని డిమాండ్ చేశారు. తుఫాను ఫలితంగా రైతులు ఎదుర్కొంటున్న నష్టాలు తీవ్రమైనవి. ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులను అన్ని విధాలా ఆదుకోవాలి. ఈ నష్టాలు రైతుల జీవనోపాధికి ముప్పుగా మారకుండా, సమగ్ర సహాయ పాకకాలు అమలు చేయాలని సంఘం పిలుపునిచ్చింది. ఈ డిమాండ్లు తీర్చకపోతే, రైతులు మరింత తీవ్రమైన పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం. A.I K.M.S. ఉమ్మడి నరసింహుల పేట అధ్యక్షులు. చిమ్ముల కమలాకర్, నాగేల్లి శీను నాగేల్లి రామచంద్ర వెంకన్న. దుర్గమ్మ విజయ రామ తార సోమక్క తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో దుండి సోదరులు

## దంతాలపల్లి మండలంలో మానవతా హస్తం



**తొవ్వ, దంతాలపల్లి, నవంబర్. 06:**
పేద కుటుంబాలకు చేయూత దంతాలపల్లి మండలం నిదాన పురం గ్రామ శివారులోని గ్రామాల్లో చనిపోయిన పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేస్తూ... పేదల మనసులు గెలుచుకున్న దుండి సోదరులు...మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పరిధిలోని నిదానపురం గ్రామంలో మానవతా విలువలను సజీవంగా నిలబెట్టిన వారు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు, ఆయన సోదరుడు దుండి సైదులు. తమ తండ్రి కీ.శే. దుండి వీరస్వామి జ్ఞాపకార్థంగా ఈ ఇద్దరు సోదరులు ప్రతి ఏడాది చనిపోయిన పేద కుటుంబాలకు చేయూతగా నిలుస్తూన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల పరమపదించిన మల్లెపాక వెంకట నరసమ్మ కుటుంబానికి క్వింటా సన్నబియ్యం వారి కుమారుడైనటువంటి మల్లెపాక నగేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యాన్ని కల్పించారు.ఇప్పటివరకు తమ తండ్రి పేరుమీద 584 మందికి పైగా ఆర్థిక సహాయం, బియ్యం మరియు అవసరమైన వస్తువులు పంపిణీ చేయడం ద్వారా గ్రామస్థుల ప్రశంసలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సారకొల్ల పెద్దమనిషి కాగు పెంటయ్య, మాదిగ కుల పెద్దమనిషి మల్లెపాక మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి యాసాని నరేష్, తప్పట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. మా జీవితాంతం పేద కుటుంబాలకు తోడుగా ఉండడం మా ధర్మం అని దుండి సోదరులు తెలిపారు. సామాజిక సేవలో వీరి సేవా పథం దంతాలపల్లి మండలంలో ఆదర్శంగా నిలుస్తోంది

# నేడు డయల్ యువర్ డిఎం

## డిపో మేనేజర్ వి పద్మావతి



తొవ్వ న్యూస్ తొర్రూర్ :
తొర్రూరు మండల పట్టణ పరిసర ప్రాంత గ్రామీణ ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం తేదీ 07-11 -2025 శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ వి పద్మావతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొని తొర్రూర్ డిపో పరిధిలోని ఆయా రూట్లలోని బస్సుల గురించి, బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి వారి సమస్యల గురించి తమ దృష్టికి తీసుకు వచ్చేందుకు, డిపో అభివృద్ధికి విలువైన సలహాలు సూచనలు ఇచ్చేందుకు 9959226053 ఈ నెంబర్ కు సంప్రదించి సహకరించగలరని కోరారు

## నేడు "వందేమాతరం" సామూహిక గీతాలాపన

**తొవ్వ ,ప్రతినిధి,నవంబర్ 06:**



మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న (శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరుగుతుందని, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగానే మహబూబాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉదయం 10. గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఉంటుందని, సిబ్బంది అందరూ ఉదయం.9.30 గంటలకే చేరుకోవాలన్నారు. కలెక్టరేట్ సహా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించాలని ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందేమాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని విధిగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా ఆలపించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినందున ప్రతి ఒక్కరూ పాటించాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు

# శివాలయంలో కార్తీకమాస దీపోత్సవం



**తొవ్వ హైదరాబాద్, నవంబర్ 06:** ఆర్య వైశ్య సంఘం అండ్ మహిళా విభాగం ఇసామియా బజార్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ ఓంకారేశ్వర ఆలయం (ఓల్డ్ శివాలయం)లో కార్తీక మాస దీపోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయంలో 108 దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని దీపాలు వెలిగించడంతో పాటు రంగోళి డిజైన్స్, ప్రత్యేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కన్వీనర్ బెజుగం శ్రీధర్, సంఘం అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్తా, గాదె మహేష్, కొక్కండ నిఖిలేశ్వర్, కొమిరిశెట్టి అనిల్ కుమార్, విప్పల అనిల్ కుమార్, మహిళా అధ్యక్షురాలు బెజుగం బ్రమరాంభ, గుండా నగిత, విప్పాల సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు వాయిదా – స్థానిక స్వయం పాలన అస్తవస్తం

## – గ్రామాభివృద్ధి వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం

**తొవ్వ హైదరాబాద్, నవంబర్ 06**



గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మహాత్ముడి ఆశయాలు ఆవిరి అయిపోతున్నాయ్ తెలంగాణలో అనేక గ్రామ పంచాయితీల్లో సర్పంచి పదవుల కాలం పూర్తై నెలలు గడుస్తున్నా, ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించలేదు. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయితీలుండగా, వాటిలో గణనీయమైన సంఖ్యలో సర్పంచి స్థానాలు ఖాళీగా ఉన్నట్లు గ్రామీణాభివృద్ధి విభాగం వర్గాలు చెబుతున్నాయి. సర్పంచి లేకుండా పంచాయితీలు స్తబ్దుగా, అధికారిక బాధ్యతలు కేవలం పేపర్‌వర్క్ స్థాయికి పరిమితమవుతున్నాయి.

సర్పంచి ఎన్నికలు వాయిదా పడటానికి తార్కిక కారణాలు లేకపోవడమే పెద్ద ప్రశ్నగా నిలుస్తోంది. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం పంచాయితీ ఎన్నికలు సమయానికి నిర్వహించాలి అనే నిబంధన స్పష్టంగా ఉండగా, తెలంగాణలో ఎన్నికలు వాయిదా వేయడం వల్ల గ్రామీణ పాలనలో శూన్యం ఏర్పడింది. రాజకీయ




పరిశీలకులు ఇది అధికారాలు కేంద్రీకరించేందుకు తీసుకున్న నిర్ణయం కావచ్చని అభిప్రాయపడుతున్నారు. సర్పంచి లేకుండా గ్రామ పాలన కేవలం కార్యదర్శి ఆధీనంలో నడవడం పంచాయితీ వ్యవస్థ లక్ష్యానికి విరుద్ధమని నిపుణులు విమర్శిస్తున్నారు.సర్పంచి లేకపోవడం గ్రామాల అభివృద్ధి పనులపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోంది. చెరువుల పునరుద్ధరణ, రహదారి మరమ్మతులు, పంచాయితీ భవనాలు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు, మిషన్ భాగీరథ పర్యవేక్షణ వంటి విషయాల్లో ఏ చిన్న నిర్ణయానికైనా ఆమోదం కోసం మరిన్ని దశలు, ఆలస్యం తప్పడం లేదు. గ్రామ సభలు జరగక, ప్రజలకు నిర్ణయాలలో భాగస్వామ్యం లేకపోవడం వల్ల పారదర్శకత గణనీయంగా తగ్గిందని గ్రౌండ్ స్థాయి ఉద్యోగులు చెబుతున్నారు.

మాజీ సర్పంచులు ఈ పరిస్థితిని తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. "ప్రజల సమస్యలు తెలిసే వ్యక్తి సర్పంచి. కార్యాలయంలో కూర్చునే అధికారి కాదు. ప్రజా ప్రతినిధి లేకపోతే గ్రామం పలకరించ పోతుంది" అని వరంగల్ జిల్లాకు చెందిన ఒక మాజీ సర్పంచి అభిప్రాయపడ్డారు. కాగా గ్రామ పెద్దలు కూడా "నిధులు ఉన్నా పనులు కదలడం లేదు, ఎవరు మాట్లాడాలి, ఎవరిని ప్రశ్నించాలి అన్న స్థితి లేదు" అని అసహనం వ్యక్తం చేస్తున్నారు.పాలనా నిపుణులు హెచ్చరిస్తున్న విషయమేమిటంటే %-% సర్పంచి లేని పరిస్థితి ఎక్కువకాలం కొనసాగితే గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యం పతనమవుతుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ మాజీ అధికారులు అభిప్రాయపడుతూ, స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించే అవకాశాన్ని ప్రభుత్వం బలహీనపరుస్తోంది అని పేర్కొన్నారు. పంచాయితీలకు నిధులు విడుదలైనా వాటి వినియోగం నిలిచిపోవడం వల్ల రాష్ట్రానికి కూడా అభివృద్ధి సూచికల్లో నష్టమవుతోందని వారు హెచ్చరించారు.సర్పంచి ఎన్నికలు తక్షణం నిర్వహించడం అత్యవసరం. ప్రజలు ఎన్నుకునే నాయకత్వం తిరిగి వచ్చినప్పుడే గ్రామ పాలన తిరిగి శక్తివంతం అవుతుంది. ఎన్నికలు లేకుండా గ్రామాలు నడపడమే ప్రజాస్వామ్య మూల సూత్రాలను ఖాళీ గవాక్షాలుగా మార్చేసినట్లే. స్వయం పాలన పునరుద్ధరణే నిజమైన ప్రజా పాలనకు మొదటి మెట్టు అంధుకే త్వరగా ఎన్నికలు పెడితేనే మన గ్రామాలూ దేశంలో అగ్రపథాన నిలుస్తాయి




**తొవ్వ మహబూబాబాద్ నవంబర్.06**
మల్బరీ సాగు రైతులకు బాగు చేస్తుందని బోర్లు, బావులు కింద వరికి బదులుగా మల్బరీ సాగు చేస్తే అధిక లాభాలు రావడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాలవల్లే జరిగే నష్టం తగ్గుతుందని ఒక ఎకరానికి 2 లక్షల రూపాయల ఆదాయం ఒకసారి మల్బరీ తోట నాటితే 15 నుంచి 20 సంవత్సరాల వరకు ఆదాయం ప్రభుత్వ మార్కెట్ ల ద్వారా పట్టు గూళ్ల కొనుగోలు జిల్లా ఉద్యాన %డ% పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న తెలియజేశారు గురువారం సంయుక్త సంచాలకులు పట్టు పరిశ్రమ జి.అనసూయ, ఉమ్మడి వరంగల్ జిల్లా, జిల్లా ఉద్యాన %డ% పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మరియు పట్టు పరిశ్రమ అధికారి కె. సురేష్ డోర్నకల్, మహబూబాబాద్ మండలాలలోని పలు గ్రామాలు సందర్శించి రైతులకు పంట మార్పిడి ద్వారా మల్బరీ సాగు చేయాలని మరియు మేలైన యాజమాన్య పద్ధతులను తెలిపినారు. ప్రభుత్వం కల్పించే రాయితీలు పొంది మల్బరీ తోటలు నాటాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. పట్టు పురుగుల పెంపకం లక్ష్యంగా ఉద్యాన %డ% పట్టు పరిశ్రమ శాఖ రాయితీ ఇస్తున్నారు. సాధారణ రైతులకు 50% రాయితీ, షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలకు 90% రాయితీ మల్బరీ ప్లాంటేషన్ కొరకు, షెడ్ నిర్మాణానికి, పెంపకం పరికరాలు ఇవ్వబడునని అన్నారు.

**తక్కువ పెట్టుబడి**
మల్బరీ మొక్కలను ఒక్కసారి నాటితే ఏళ్లుగా మొక్కలు నిరంతరం ఆకులను కాపుగా ఇస్తున్నాయి. చీడపీడల బెడద ఉండదు. రసాయన ఎరువులు వాడవలసిన అవసరం లేదు. పట్టు సాగుకు చేపట్టిన తొలిసారే షెడ్డు, చంద్రికలు, తడకలు, నెట్లు, తదితర పంటకు కేవలం గూళ్లను కొనడం, మందులు ద్రావణం చేయడం, కూలీల ఖర్చు తదితర చిన్న పెట్టుబడులు మాత్రమే ఉంటాయి. మల్బరీ పట్టును సాగుచేస్తున్న వారు ఏడాదిలో సరాసరిగా 6నుంచి 8 పంటల కాపును తీస్తున్నారు. వంద గూళ్లకు 80 నుంచి 100కిలోల వరకు పట్టుగూళ్లు వస్తుండటంతో కిలో ధర రూ.600 పైచిలుకు ఉంటుందని తెలిపారు.

పంటలకు సుమారు రూ.6 లక్షల పైచిలుకు నికర ఆదాయం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బానోత్ చంద్ర శేఖర్, బానోత్ హరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.